విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శుక్రవారం 16 ఆగస్టు 2024 8 పేజీలు

మదినిండా...

# మువ్వెన్నెల జెండా

- కన్నుల పండువగా స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు
- ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి
- స్వయం సహాయక సంఘాలకు రుణాలు అందజేత

విశాలాంధ్ర - తిరుపతి సిటీ:

తిరుపతి నగరంలోని పోలీస్ పెరేడ్ మైదానంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంబరాన్న ంటాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా దేవాదాయ ధర్మా దాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి హాజర య్యారు. ఆయనకు జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరా యుడు స్వాగతం పలి కారు. అనంతరం మంత్రి ఆనం జాతీ య పతాక ఆవిష్కరణ చేశా రు. తరువాత కలెక్టర్, ఎస్పీతో కలిసి ఓపెన్ టాప్ వాహనంలో పోలీస్ పెరేడ్ మైదానం సందర్శించి, పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మంత్రి ఆనం ప్రసంగించారు. ఎందరో అమర వీరులు చేసిన ఎనలేని త్యాగాల ఫలితంగా, మన దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని, వారి ఆశయాలు, లక్ష్యాలను స్వీకరించి.. దేశభక్తి స్ఫూర్తితో అదే బాటలో పయనించి ప్రజాసే వకు, రాష్ట్ర ప్రగతికి కృషి చేద్దామని పిలుపునిచ్చారు. విజన్ డాక్యుమెంట్ 2047లో భాగంగా తిరుపతి జిల్లా విజన్ డాక్యు మెంట్‌ను సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. తిరుపతి జిల్లా ఆధ్యాత్మిక నగరంగానే కాకుండా ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన భారతీయ అంతరిక్ష సంస్థ ఇస్రో తిరుపతి జిల్లాలో ఉండడం గర్వించదగిన విషయం అన్నారు. మౌలిక సదుపాయాల కల్పనతో పలు పరిశ్రమల స్థాపనతో ఇండస్ట్రియల్ హబ్‌గా, పలు అత్యున్నత ప్రమాణాలు కలిగిన కేంద్ర, రాష్ట్ర యూని వర్సిటీలతో ఎడ్యుకేషన్ హబ్‌గా మారిందన్నారు. టూరిజం హబ్, మెడికల్ హబ్‌గా వెలుగొందుతోందన్నారు.

2

# రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

- సమరయోధులను నేటితరం స్ఫూర్తిగా తీసుకోవాలి : రాష్ట్ర మంత్రి
- చిత్తూరులో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**విశాలాంధ్ర -చిత్తూరు :** రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని, స్వాతంత్ర్య సమర యోధుల ను నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలని రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమం బయట విద్యాశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. గురువారం చిత్తూర్ పోలీస్ మైదానంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మంత్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జిల్లా ప్రజల నుద్దేశించి ప్రసంగించారు. దేశ స్వాతం త్రం కోసం బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా ఎన్నో ఉద్యమాలు నిర్వహించి తమ ప్రాణా లను సైతం త్రుణప్రాయంగా అర్పించి మనకు స్వేచ్ఛ స్వాతంత్రాన్ని

2

బహుళ జాతి కార్పొరేట్ సంస్థలను

# బహిష్కరిద్దాం

- ఆకలి బాధలు, అనాధలు లేనప్పుడే దేశానికి నిజమైన స్వాతంత్ర్యం
- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు

**విశాలాంధ్ర -తిరుపతి:** దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు జరుగుతున్న దేశంలో ఆకలి బాధలు అనాధలు లేని దేశాన్ని చూడగలిగినప్పుడే దేశానికి నిజమైన స్వాతంత్రం అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు స్పష్టం చేశారు గురువారం తిరుపతి బైరాగి పట్టిన లోనే సిపిఐ కార్యాల యంలో 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆయన మూడు రంగుల జెండాను ఎగురవేశారు

2

మాజీ మంత్రి అండతో...

# రెచ్చిపోతున్న భూమాయగాడు

- డీవిసత్రంలో భూ రికార్డులు తారుమారు
- అగ్రీగోల్డ్ భూములు,దళితుల భూములపై డేగ కన్ను
- కోట్ల రూపాయల భూములు సొంతం చేసుకునేందుకు యత్నం
- నకిలీ భూ పత్రాలను పట్టుకున్న తహసీల్దారు
- మాయగాడిని పక్కన పెట్టిన టీడిపి నాయకులు
- మాజీ మంత్రి పేరుతో బెదిరింపులు

విశాలాంధ్ర - దొరవారిసత్రం :

గత కొంత కాలంగా గప్పుచప్పుడగా ఉన్న ఓ తెలుగుదేశం పార్టీ నాయకుడు టిడిపి పార్టీ అధికారంలోకి రాగానే మాజీ మంత్రి అండతో ఎక్కడ పడితే అక్కడ భూ ఆక్రమణలు చేస్తూ రెవెన్యూ రికార్డుల ను తారుమారు చేసే పనులలో పడ్డాడు.ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అవినీతికి తావు లేకుండా అభివృద్దే ధ్యేయంగా ఎన్టీయే కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది . ప్రభుత్వ భూములు గానీ,పేదవాడి భూములు ఎవరైనా అధికార తాపంతో దోచ్చుకుని ఉన్న వారిపై చర్యలు తీసుకుంటు ప్రభుత్వం పాలన ముం దుకు వెళ్తుతుంటే ఇలాంటి వారు పార్టీని అడ్డం పెట్టుకుని అక్రమాలు, అన్యా యాలతో ప్రభుత్వానికి మరక పూస్తున్నారు.

Rs. 20

TWENTY RUPEES

INDIA NON JUDICIAL

ANDHRA PRADESH

## భూమాయగాడు

**(మొదటి పేజీ తరువాయి)** ఈ భూ మాయగాడి బాగోతం పసికట్టిన సూళ్లురుపేట ఎమ్మెల్యే,నియోజక వర్గ ఇన్‌చార్జి,నియోజక వర్గ నాయకులు ఇతని పార్టీకి పక్కన పెట్టెశారు.దీంతో ఈ మాయగాడికి పార్టీలో ఎక్కడ పట్టు లేకపోవడంతో మాజీ మంత్రిని వలలో వేసుకుని భూ అక్రమణలను చేస్తూ కోట్ల రూపాయిలను దోచ్చుకున్నేందకు ప్రయత్నాలు చేస్తున్నాడు.తిరుపతిజిల్లాదొరవారిసత్రంమండల పరిధిలోని బుదూరు గ్రామంలోని సర్వే నెంబరు 47-1,57-13,46-28,57-4, 57-24,54-22, 53-12, 51-4,48-14,47-6ల గల 2 ఎకరములు 19 సెంట్లుకు సంబంధించి తెలుగుదేశం పార్టీ నాయకుడు నకిలీ భూ పత్రాలను సృష్టించి ఈ పొల్లాలను సొంతం చేసుకున్నేందుకు తహశీల్దారుకు ఆర్‌వోఆర్ క్రింద తనపై పేర్లు మార్చ్హాదానికి ప్రయత్నం చేశాడు .అయితే అప్పట్లో తహశీల్దారు గోపిరెడ్డి ఈ భూముల వివరాలను గ్రామస్థాయిలో విచారిం చగా ఆ సర్వే నెంబర్లలో ఉన్న భూములు,అగ్రిమెంట్‌లో ఉన్న వారికి సంబంధం లేదని తేల్చడంతో ఈ ఫైల్‌ను తహశీల్దారు తిరస్కరించారు.దీంతో తహశీల్దారును ఈ రియాల్టర్ మధ్య వాగ్వదానం జరిగాయి.దీంతో రియాల్టర్ పలువురు నాయకులు నుంచి ఒత్తిడిలు తెచ్చిన వెన్ను వంచకుంట పేదల భూములను నీపై రికార్డులను మార్చే ప్రసక్తే లేదని అతను తెచ్చిన ఫైల్‌ను తిరస్కరించాడు. అనం తరం ఈ సర్వే నెంబర్లకు రెండు సార్లు రెవెన్యూ కోర్టు ఏర్పాటు చేశారు.అయితే ఈ కోర్టుకు ఈ నకిలీ భూ మాయగాడు రాకపోవడం విశేషం.

**మాజీ మంత్రి పేరుతో బెదిరింపులు...:** అధికారంలో మేము ఉన్నాము ఎవరైనా మాకు అడ్డు తగిలితే మీ అంతూ చూస్తాం అంటు బాధితులను అదే విధంగా అధికారులను,నిజాలు నిర్భాయంగా రాసే పత్రిక విలేకర్లులను బెదిరిస్తున్నారు. ముఖ్యంగా బుదూరు గ్రామస్తులను రెండో రోజులు క్రితం ఈ భూమాయగాడు నకిలీ పత్రాలను సృష్టించి మా భూములను మాయం చేశారని తహశీల్దారు కార్యాలయం ఎదుట నిరసన చేసిన బాధితులను ఈ రియాల్టర్ మాజీ మంత్రి పేరును అడ్డం పెట్టుకుని వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు.అదే విధంగా ప్రభుత్వ స్వాధీనంలో ఉన్న అగ్రిగోల్డ్ భూములు ఆక్రమించిన విషయంపై కూడా సిబిడి,రెవెన్యూ అధికారులను మాజీ మంత్రి వెళ్లి అధికారులపై ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకోవాలని బాధితులు కోరుతున్నారు.

## బహిష్కరిద్దాం

**(మొదటి పేజీ తరువాయి)** ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదుల నుండి దేశానికి స్వాతంత్రం వచ్చిన అనేక అంశాలతో కూడుకుని రాజ్యాంగాన్ని నిర్మించుకున్నాం దేశ సమైక్యత కాపాడుకోవడానికి లౌకికవాదాన్ని నిలుపుకోవడానికి అత్యంత ప్రజాదరణ పొందిన రాజ్యాంగం మనకు ఉన్న ఆ రాజ్యాంగం అమలు కాకపోవడం బాధాకరమన్నారు ఆకలి బాధలు లేని అనాధలు లేని దేశంగా పాలకులు ప్రయత్నించకుండా కేవలం బహుళ జాతి కార్పొరేట్ సంస్థలు మరింత సంపన్న వర్గాలుగా మారేందుకు అనుకూలంగా పాలన చేయడం దుర్మార్గం అని చెప్పారు దేశంలో మతకలహాలు పెరిగిపోతున్నాయన్నారు. ప్రజా సమస్యలైన అధిక ధరలో నిరుద్యోగం మహిళలకు రక్షణ లాంటి బాధ్యతాయుతమైన పనులు ఏమీ చేయకుండా మోడీ ప్రభుత్వం దుర్మార్గమైన పాలనకు వడిగట్టబోతున్నదని అందులో భాగంగానే మెజారిటీ సీట్లు వచ్చి ఉంటే మన రాజ్యాంగాన్ని పక్కకు పెట్టి బిజెపి ఆర్ఎస్ఎస్ లకు అనుకూలంగా ఉన్న మనువాదాన్ని తీసుకొని వచ్చి రాజ్యాంగ స్థానంలో మనుధర్మ శాస్త్రాన్ని ప్రవేశపెట్టేవారని దుయ్యబట్టారు అందులో భాగంగా ప్రజాస్వామ్యవాదులను ముఖ్యమంత్రి గా చేయకుండా మఠాధిపతులను తీసుకొని వచ్చి ముఖ్యమంత్రులను చేయడం ఏమిటి అని ఆయన ప్రశ్నించారు అందుకోసమే కమ్యూనిస్టులుగా ప్రజాసంఘాల నాయకులుగా కార్యకర్తలుగా ఈ దేశాన్ని కాపాడుకోవడానికి క్విట్ కార్పొరేట్ ఉద్యమాన్ని తీసుకురావాల్సిన అవసరం ఉన్నదని ఆయన అభిప్రాయపడ్డారు.సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి మాట్లాడుతూ 78 సంవత్సరాల స్వాతంత్ర భారత దేశంలో పేదవాడు పేదవాడు గానే ఉన్నాడు తప్ప కనీసం మూడు పూటలు కూడా తిండి దొరకని దౌర్భాగ్యపు పరిస్థితి ఎందుకు ఉన్నది అని ప్రశ్నించారు . మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత భారతదేశానికి ఒరిగిందేమీ లేదని రాజ్యాంగ బద్ధంగా ఉన్న కార్మిక హక్కులను చట్టాలను నిర్వీర్యం చేస్తూ అప్రజాస్వామికంగా పాలన చేయడం దేశానికి మంచిది కాదని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య కే రాధాకృష్ణ ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్ శ్రీరాములు ఏఐటీయూసీ నగర కార్యదర్శి ఎన్ డి రవి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి చలపతి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉదయ్ కుమార్ జిల్లా అధ్యక్షులు నవీన్ సిపిఐ నగర్ కార్యవర్గ సభ్యులు కే పద్మనాభ రెడ్డి ఎన్ శివా, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎం రామకృష్ణ, శ్రీనివాసులు ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి జే నాగరాజు, ఓం రాజ్, బాలకృష్ణ, చంద్రయ్య , మహిళా సమాఖ్య నాయకురాలు విజయ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ సహకరించాలి

**(మొదటి పేజీ తరువాయి)** నేడు రాష్ట్రవ్యాప్తంగా కులం మతం పార్టీలకు అతీతంగా పేదలసంక్షేమ ధ్యేయంగా అర్హులైన ప్రతి కుటుంబానికి సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలతో పాటు మరెన్నో అభివృద్ధి పథకాలతో పాటు మరెన్నో అభివృద్ధి ఫలాలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో అమలు పరుస్తున్నట్లు చెప్పారు. పాలనలో బాధ్యత జవాబు దారితనమును పెంపొందించడంలో భాగంగా ప్రజలు సమస్యలు పరిష్కార నిమిత్తం ప్రతి సోమవారం జిల్లా డివిజన్ మండల కేంద్రాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహణకు శ్రీకారం చుట్టం జరిగిందన్నారు. ఎన్టీఆర్ భరోసా పేరుతో పెన్షన్లను ఒకటో తేదీకి ఇచ్చిన మాట ప్రకారం పెంచి ఇవ్వడం జరిగిందన్నారు. ప్రజా ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ సామాన్యు లకు మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రైవేట్ ఆస్పత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులను తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ప్రభుత్వం ఉందన్నారు. నిరుపేదలకు ఐదు రూపాయలకు భోజనం అల్పాహారం అందించడానికి అన్నా క్యాంటీన్లను పునరుద్ధస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు, పలు ప్రభుత్వ శకటాల ప్రదర్శన అందర్నీ ఆకట్టుకున్నాయి. జిల్లాలో పలు శాఖలో ఉత్తమ సేవలు అందించిన 126 మందికి పురస్కారాలను అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్పీ మణికంత చందోల్, చిత్తూరు ఎంపీ దగ్గు మళ్ళ ప్రసాదరావు, జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, ఎమ్మెల్యే లు గురజాల జగన్మోహన్, మురళీమోహన్, థామస్, చిత్తూరు నగర మేయర్ అముద ప్రముఖ సమరయోధులు సి ఆర్ రాజన్ పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మువ్వెన్నెల జెండా

**(మొదటి పేజీ తరువాయి)** జిల్లాలో 1.26 లక్షల ఎకరాల్లో పంట నమోదు కార్యక్రమం జరుగుతోందని, జిల్లాలో ఏప్రిల్ 2024 నుంచి ఇప్పటి వరకు రైతులకు రూ.3.76 కోట్ల విలువైన 4,899 మెట్రిక్ టన్నుల ఎరువులు పంపిణీ చేసినట్లు చెప్పారు. తిరుపతి జిల్లాను హార్టికల్చర్ హబ్ గా అభివృద్ధి పరిచే లక్ష్యంగా పెట్టుకు న్నట్లు వెల్లడించారు. వీటితో పాటుకు జిల్లాకు చెందిన పలు అంశాలను ఆయన వివరించారు. ఈ వేడుకలలో తిరుపతి స్థానిక ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, ఎమ్మెల్సీలు భరత్, సిపాయి సుబ్రమణ్యం ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. శకటాల ప్రదర్శన స్వాతంత్ర్య దిన వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అతిథులను ఆకట్టుకున్నాయి. పులిగుండ్రం జెడ్పీ హైస్కూల్ కళాశాల విద్యార్థులు సంక్రాంతి వచ్చింది తుమ్మెద గేయ నృత్య ప్రదర్శన, రేణిగుంట జెడ్పీ హైస్కూల్ బాలికలు ఇది మన భారత దేశం నృత్య ప్రదర్శన, మహాత్మా గాంధీ జ్యోతిబా పూలే ఆంధ్రప్రదేశ్ బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, తిరుపతి విద్యార్థులు వారు పిరమిడ్స్ ప్రదర్శన ఆకట్టుకున్నాయి. ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ తిరుపతి విద్యార్థులు బంజర గేయం, ఏర్పేడు సేవ్ అవర్ సోల్ స్కూల్ విద్యార్థులు నెత్తురు మరిగితే గేయం నృత్య ప్రదర్శన, తిరుపతి శ్రీనివాస యోగా సెంటర్ విద్యార్థుల యోగ ప్రదర్శన, మహాత్మా గాంధీ జ్యోతిబాయ్ పూలే ఆంధ్రప్రదేశ్ బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, తిరుపతి విద్యార్థులు దేశ్ రంగీలా గేయ నృత్య ప్రదర్శన, ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు కోయిలారే గేయ నృత్య ప్రదర్శన అలరించాయి.అధికారులకు పతకాల బహూకరణ ప్రతిభ కనబరిచిన జిల్లా అధికారులకు, ఉద్యోగులకు, పోలీస్ అధికారులకు సిబ్బంది 392 మందికి మంత్రి ఆనం ప్రశంస పత్రాలను, పోలీస్ పతకాలను అందించారు. తరువాత 4869 మంది స్వయం సహాయక సంఘాలలోని 35,244 మంది సభ్యులకు, బ్యాంక్ లింకేజీ, స్త్రీ నిధి ఉన్నతి, సీఐఎఫ్ పథకాల లబ్ధిదారులకు రూ.250 కోట్ల రుణాల మెగా చెక్కును పంపిణీ చేశారు. మెప్మాలోని 6920 స్వయం సహాయక సంఘాలలోని సభ్యులకు బ్యాంక్ లింకేజ్ ద్వారా రూ.96 కోట్ల రుణాలను మెగా చెక్కును మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ పెంచల కిషోర్, తిరుపతి ఆర్డీఓ నిశాంత్ రెడ్డిలతో పాటు పలువురు జిల్లా అధికారులు, సిబ్బంది, జిల్లా ప్రజలు, పాఠశాలల విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, సీనియర్ సిటిజన్లు పాల్గొన్నారు.

## పుత్తూరు రూరల్ సీఐ భాస్కర్ నాయక్‌కు పురస్కారం

**విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ :** నారాయణ వనం విధినిర్వహణలో విశిష్ట సేవలకు జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు కలెక్టర్ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ఉత్తమసేవా పురస్కారం ప్రశంసాపత్రం అందుకున్న పుత్తూరు రూరల్ సిఐగా భాస్కర్ నాయక్ పుత్తూరు సబ్ డివిజనల్ నారాయణ వనం పుత్తూరు రూరల్ సిఐ భాస్కర్ నాయక్ విధి నిర్వహణలో విశిష్ట సేవలకు గాను ఉత్తమ సేవా పురస్కారం వరించింది.తిరుపతిలో గురువారం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు, కలెక్టర్ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు అందుకున్న ఉత్తమ పుత్తూరు రూరల్ సిఐ భాస్కర్ నాయక్ గా ప్రశంసా పత్రం అందుకున్న ను పుత్తూరు డీఎస్పీ రవికుమార్ మరియు పోలీస్ శాఖ బృందం ప్రజా ప్రతినిధులు ఆయన అభిమానులు పోలీస్ సిబ్బంది పలువురు అభినందించారు.

## ఎల్లమ్మ ఆలయ పునర్నిర్మాణానికి దామరపాటి మునెమ్మ రూ.25 వేలు విరాళం

**ఎమ్మెల్యే పులివర్తి నాని చేతుల మీదుగా ఆలయ చైర్మన్ కు అందజేత**



**విశాలాంధ్ర - చంద్రగిరి:** చంద్రగిరి మండలం, బుచ్చినాయుడు పల్లి గ్రామ వాస్తవ్యులు లేట్ మణి నాయుడు సతీమణి దామరపాటి మునెమ్మ మూలస్థాన ఎల్లమ్మ ఆలయ పునర్నిర్మాణానికి 25 వేల రూపాయలు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, మండల పార్టీ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు, సీనియర్ నాయకుడు రమేష్ రెడ్డి, యువ నాయకుడు ధనుంజయ రెడ్డి చేతుల మీదుగా శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డికి అందించారు. మునెమ్మ కి ఎమ్మెల్యే నాని కృతజ్ఞతలు తెలుపుతూ ఇదేవిధంగా భక్తులు ఆలయ పునర్నిర్మాణానికి, అన్నదానానికి, ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## పలువురు అధికారులకు ఉత్తమ ప్రతిభ అవార్డులు

విశాలాంధ్ర -బాలాయపల్లి :మండలంలో వివిధ శాఖలో పనిచేస్తున్న పలువురు అధికారులకు ఉత్తమ అవార్డులు వరించాయి.78 వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని గురువారం గూడూరు లో జరిగిన కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయం లో పనిచేస్తున్న డిప్యూటీ తహసీల్దార్ శిరీష, ఆర్ ఐ పూర్ణ చందు,ఏ ఎస్ ఓ వసుంధర్ సీనియర్ అసిస్టెంట్ మురహరి, కంప్యూటర్ ఆపరేటర్ మహమ్మద్ రియాజ్,వెటర్నరీ ఆఫీస్ నుండి పొత్తూరు సుదీర్, జయలక్ష్మి, సరిత, శ్రావణి, అగ్రికల్చర్ ఆఫీస్ నుండి వినోద్ కుమార్, ఎంపీడీఓ ఆఫీస్ నుండి దివ్యజ్యోతి, వినయ్ కుమార్, శ్రీనివాసులు, హార్టికల్చర్ ఆఫీస్ నుండి నరసయ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి రవళి ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు హేమంత్, శివప్రసాద్, యువనిక పోలీస్ స్టేషన్ నుండి ఏ ఎస్ ఐ మాల్యాద్రి మండల సర్వేయర్ శరత్, వెలుగు ఆఫీస్ నుండి కమ్యూనిటీ కో ఆర్డినేటర్ లు టి శ్రీనివాసులు, కె ఇందిర, డిజిటల్ అసిస్టెంట్ లు సునీల్ కుమార్, చందన, సచివాలయం సర్వేయర్ లు పురుషోత్తం, రాజేశ్వరి, వెంకన్న బాబు, ప్రసాద్, కళావతి, దిలీప్ కుమార్, అశోక్, పెంచల రాజా, అఖిలేష్, ఉమామహేశ్వరి, కవిత లకు ఉత్తమ అవార్డులను గూడూరు ఎమ్మెల్యే పాసిం సునీల్ కుమార్, ఆర్ డి వో కిరణ్ చేతుల మీదుగా ఉత్తమ ప్రసంసా పత్రాలను అందుకున్నారు.

## పేదరికం నిర్మూలనకు అవసరమైన చర్యలు తీసుకుంటాం

**- ఎంఎల్సీ కంచర్ల శ్రీకాంత్**

**విశాలాంధ్ర - చిత్తూరు :** పేదరికం నిర్మూలనకు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అవసరమైన చర్యలు చేపట్టేందుకు అన్ని విధాలా కృషి చేయడం జరుగుతుందని ఎంఎల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు గురువారం మండల పరిధిలోని మేజర్ గ్రామ పంచాయతీ కి చెందిన హరిజన కోట గ్రామ సమీపంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా అమృత సరోవర్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్న ఎన్ఆర్ఈజీఎస్ పథకం పేద ప్రజలకు ఆసరాగా ఉంటుందని దీని ద్వారా ప్రజలకు లబ్ధి చేకూరుతుందని అన్నారు కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆనంద రెడ్డి, అంజినేయ రెడ్డి, మునస్వామి, సీతాపతి , రామకృష్ణప్ప, చలపతి, చిన్నికృష్ణ, మహమ్మద్ రఫీ, విజయ్ కుమార్ రెడ్డి, వెంకటరమణ, సురేష్, మరియు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

## నెలల తరబడి పోస్టుల భర్తీకి నోచుకోవడం లేదు

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : మండల కేంద్రంలో రెవెన్యూ విభాగంలో సింహ భాగమైన రెవెన్యూ ఇన్స్పెక్టర్, డిప్యూటీ తహసిల్దార్, మండల సర్వేరు లు ప్రధానంవిభాగం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నెలల తరబడి ఈ పోస్టుల భర్తీకి నోచుకోవడం లేదు. దీంతో ఇన్ చార్జిల పాలనతో ప్రజలకు విసుగుపోతున్నారు సిబ్బంది లేక ప్రజలు, రైతులు, విద్యార్థు లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ పనిచేస్తున్న డిప్యూటీ తహసీల్దార్ శివయ్య గత ఏడాది సెప్టెంబర్ మాసంలో తహసిలా రుగా పదోన్నతిపై బదిలీ పై వెళ్లారు ,ఆస్థానంలో ఇప్పటి ఎవ్వరిని నియమించలేదు ' రీ సర్వే ' డిప్యూటీ తహసిల్దార్ చంద్రబాబు నాయుడు, అన్ని బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.డిప్యూటీ తహసీల్దార్ పోస్టు ఖాళీ అయి 12 నెలలు గడుస్తున్నా, ఆ స్థానాన్ని భర్తీ చేయలేదు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా మాసారపు వెంకటసుబ్బయ్య రెవిన్యూ సేవలు అందించే వారు, ఆయన పదోన్నతి పై ఎన్నికలకు ముందే కే వి బి పురం తహసిల్దార్ కార్యాలయానికి డిప్యూటీ తాసిల్దారుగా 8 నెలలు క్రితం బదిలీపై వెళ్లారు, తాసిల్దార్ కార్యాలయంలో సిబ్బంది ఏర్పాటు చేయడంలో జిల్లా రెవెన్యూ యంత్రాంగం నెలలు గడుస్తున్నా పట్టించుకోవడం లేదు. ప్రస్తుతం పనిచేస్తున్న రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ అదనపు బాధ్యతలతో సేవలు కొనియాడుతున్నాయి. ముఖ్యంగా మండల సర్వేయర్ పోస్టు రెండు సంవత్సరాలుగా ఖాళీగా ఉంది. దీంతో సర్వే పనులు మందకొడిగా సాగుతున్నాయన్న విమర్శలున్నాయి. సచివాలయం సర్వే సిబ్బంది తో సమయ భావం లేక పనులు జరగటం లేదు, తహసిల్దార్ కార్యాలయంలో పనిచేసే ఇద్దరు ఆర్.ఐ లు మండల సర్వేరు, డిప్యూటీ తహసిల్దార్ పోస్టులు ఖాళీగా ఉ న్నాయి. కార్యాలయంలో ప్రధానమైన అధికారులు లేకపోవడంతో ప్రజలు, రైతులు, విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కార్యాలయానికి వెళ్తే తమ సమస్య ఎవరికి చెప్పుకోవాలో కూడా తెలియడం లేదంటున్నారు. ప్రస్తుతం రైతుల రుణాలకు సంబంధించి 1బీ, అడంగల్ మంజూరు కావాల్సి ఉంది. పలు గ్రామాలకు సంబంధించి 1బీ, అడంగల్‌కు డిజిటల్ సంతకాలు లేకపోవడంతో రైతులు కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. త్వరలో రెవెన్యూ సదస్సులు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నప్పటికీ సరైన సిబ్బంది లేకపోతే సదస్సుల నిర్వహణ ఎలా జరుగుతుందని విమర్శలు కూడా భావిస్తున్నది.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి డిప్యూటీ తహసీల్దార్‌తో పాటు ఇతర పోస్ట్ లు త్వరితగతిన భర్తీ చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## రెపరెపలాడిన మువ్వెన్నెల జెండా

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: తిరుపతి నగరంలో గురువారం స్వాతంత్య్ర దిన వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థలు, కళాశాలు, పాఠశాలల్లో జాతీయ జెండాలు ఎగురవేశారు. ఎన్జీవో కాలనీలోని అమరవీరుల స్థూపం పార్క్‌లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు జాతీయ జెండాను ఎగురవేసి, అమరవీరులకు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ గ్రూప్ కమాండర్ ప్రకాష్, మాజీ సైనికులు, అమరవీరుల కుటుంబాలు పాల్గొన్నాయి. అలాగే ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తన నివాసం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. తిరుపతి కలెక్టర్ బంగ్లాలో స్వాతంత్య్ర దిన వేడుకలు అట్టహాసంగా జరిగాయి. కలెక్టర్ వెంకటేశ్వర్ జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. తిరుపతి కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. జిల్లా రెవెన్యూ అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్వీట్లు, చాక్లెట్లు పంచిపెట్టారు. కార్మిక శాఖలో ఉపకమిషనర్ చిన్న లాలెప్ప ఆధ్వర్యంలో స్వాతంత్య్ర దిన వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన జెండా ఎగురవేసి మహనీయుల త్యాగాలను కొనియాడారు. తిరుపతి ప్రెస్ క్లబ్ ఆవర ణలో స్వాతంత్రదిన వేడుకలు జరిగాయి. కమిటీ అధ్యక్షుడు జోగి రెడ్డి భాస్కర్ రెడ్డి, కార్యదర్శి బాలచంద్ర, ట్రెజరర్ శ్రీకాంత్ జాతీయ జెండాను ఎగురవేసి ప్రెస్ క్లబ్ సభ్యులం దరికీ శు భాకాంక్షలు తెలియజేశారు.టాస్క్ ఫోర్సులో తిరుపతి టాస్క్ ఫోర్స్ కార్యాలయంలో గురువారం 78వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కన్నా టాస్క్ ఫోర్సు పనితీరు మెరుగుపడిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సేవా పతకా లను ప్రశంసా పత్రాలను అధికారులకు, సిబ్బందికి అందజేసి వారిని అభినందించారు. కార్యక్రమాన్ని ఆర్ఐ (ఆపరేషన్స్) సురేష్ కుమార్ రెడ్డి, సీఐ శ్రీనివాసులు నిర్వహించారు.

## అన్న క్యాంటీన్ పునర్నిర్మాణానికి 35వేల చెక్కులు

**- ఎమ్మెల్యే పులివర్తి నానికి చెక్కులు అందించిన మన్యం రంగయ్య**

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం తిరుమల నగర్ పంచాయతీకి చెందిన మన్యం రంగయ్య (64) చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానికి గత ప్రభుత్వ పాలనలో రాష్ట్ర రాజధాని అమరావతి అభివృద్ధికి నోచుకోకుండా పోవడంతో ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు రాజధాని లేకుండా చేశారు. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడంతో అమరావతి పునర్నిర్మాణానికి 25వేల రూపాయలు,నిరుపేదల ఆకలి బాధలు తెలుసుకొని అన్నా క్యాంటీన్ తిరిగి ప్రారంభిస్తున్నారు.తన వంతు సాయంగా 10 వేల రూపాయలు మొత్తం 35 వేల రూపాయల రెండు చెక్కులకు ఎమ్మెల్యే కు అందించారు.రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అమరావతి పునర్నిర్మాణానికి అన్నా క్యాంటీన్ పునరుద్ధరణకు సహకరించిన రంగయ్యకి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని కృతజ్ఞతలు తెలిపారు

## గౌస్ బాషా పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే నాని

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి మండలం మాజీ ఎంపీటీసీ, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, సీనియర్ నాయకుడు గౌస్ బాషా పుట్టినరోజు వేడుకలు ఓ ప్రైవేటు కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. గురువారం స్థానిక ప్రవేటు కళ్యాణ మండపంలో గౌస్ బాషా పుట్టినరోజు వేడుకలలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పాల్గొన్నారు. అభిమానుల మధ్య నిర్వహించిన గౌస్ బాషా జన్మదిన వేడుకలలో పులివర్తి నాని కేక్ కట్ చేసి ఆయనకు తినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంకితభా వంతో పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా పనిచేసే వ్యక్తి గౌస్ బాషా అన్నారు. పార్టీ ఏ కార్యక్రమం అప్పగించిన చిత్తశుద్ధితో పనిచేయటం గౌస్ బాషా నైజం అని తెలిపారు. ఇలాంటి నిబద్ధత కలిగిన నాయకుడు మన పార్టీలో ఉండటం ఎంతో సంతోషకర విషయం అన్నారు. ఈ కార్యక్ర మంలో ఉమ్మడి పార్టీ నాయకులు, మండల పార్టీనాయకులు, సీనియర్‌నాయకులు,యువత,పలువురుపాల్గొన్నారు.

## పాడె మోసిన ఎమ్మెల్యేరామకృష్ణ

విశాలాంధ్ర - వెంకటగిరి: మాజీ సర్పంచ్, మాజీ మండల అధ్యక్షులు, మాజీ ఎంపీపీ అయిన పోలంరెడ్డి వెంకటరెడ్డి నిన్న స్వర్గస్తులైనందున ఈ రోజు వారి యొక్క అంతిమ యాత్రలో పాల్గొని స్వయంగా పాడి మోసి, వారి పార్థివదేహం పై తెలుగుదేశం జెండాని కప్పి అంతిమయాత్రలో పాల్గొన్న వెంకటగిరి శాసనసభ్యులు శ్రీ కురుగొండ్ల రామకృష్ణ . మరియు జాతీయ తెలుగు దేశం పార్టీ ఉపాధ్యక్షులు వెంపటి మాధవల నాయుడు ఈ కార్యక్రమంలో రూరల్, పార్టీ అధ్యక్షులు పప్పు చంద్రమౌళి రెడ్డి బాలాయపల్లి, మండలాల అధ్యక్షులు, రాయ్ మస్తాన్ నాయుడు మాజీ జెడ్పిటిసి రామచంద్ర నాయుడు మాజీ ఏఎంసి చైర్మన్ పులుకులు రాజేశ్వరరావు తిరుపతి పార్లమెంటు, రాష్ట్ర, మండల కమిటీల, అనుబంధ కమిటీల సభ్యులు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు, స్థానిక ప్రజలు, అధికారులు,అనధికారులు,భారీ ఎత్తున పాల్గొన్నారు.

## సామాజిక సేవా కార్యక్రమాల్లో కెనరా బ్యాంక్ ముందు ఉంటుంది

విశాలాంధ్ర- సత్యవేడు: ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడంతోపాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ తమ బ్యాంకు ఎల్లవేళలా ముందు ఉంటుందని తిరుపతి జిల్లా సత్యవేడు కెనరా బ్యాంక్ మేనేజర్ కుమార్ చెప్పారు.గురువారం స్వాతంత్ర దినోత్సవం పురస్కరిం చుకొని మదనంబేడు జడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం చినబాబు ఆధ్వర్యంలో పలువురు పేద విద్యార్థులకు ఉపకార వేతనాలను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మేనేజర్ ఆర్థికంగా వెనకబడిన పేద విద్యార్థులు చదువులకు దూరం కాకూడదన్న ఉద్దేశంతో కెనరా విద్యా జ్యోతి పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు.ఇందులో భాగంగానే ప్రతి తరగతిలోనూ నిరుపేద విద్యార్థులను గుర్తించి వారికి ఉపకార వేతనాన్ని అందిస్తున్నట్టు ఆయన గుర్తు చేశారు.తదనంతరం హెచ్ఎం చినబాబుతో కలిసి 6 మంది విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించారు.ఇందులో ఐదవ తరగతి విద్యార్థి మహాలక్ష్మి,ఆరవ తరగతి విద్యార్థి నివేద,ఏడవ తరగతి విద్యార్థి అమూల్య తదితరులకు ఒక్కొక్కరికి మూడు వేల రూపాయలు,8వ తరగతి విద్యార్థి స్నేహ,9వ తరగతి విద్యార్థి జ్ఞాన సౌందర్య,పదవ తరగతి విద్యార్థి కామేశ్వరి తదితరులకు ఒక్కొక్కరికి 5000 రూపాయలు చొప్పున ఉపకార వేతనాలు సంబంధించిన చెక్కులను అందించారు.ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంక్ ఫీల్డ్ అధికారి భరత్, శంకరయ్య,అపరైజర్ వెంకటేశులు,పలు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలికలకు కెనరా బ్యాంకు ఉపకార వేతనాల చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర - దొరవారిసత్రం: దొరవారి సత్రం మండల పరి ్లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో చదువుతున్న బాలికలకు గురువారం కెనరా బ్యాంక్ మేనేజర్ ఆర్ హనుమంతు నాయక్ ఉపకార వేతన చెక్కులను పంపిణీ చేశారు. 78 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా అంబేడ్కర్ కెనరా విద్యా జ్యోతి పథకం ద్వారా మెరిట్ ఎస్సీ ఎస్టీ బాలికలకు 5,6,7 వ తరగతుల చదువుతున్న బాలికలకు ఒక్కొక్కరికి 3000 రూపాయలు చొప్పున, 8, 9, 10 తరగతులు చదువుతున్న బాలికలకు 5000 రూపాయలు ఉపకార వేతనాలను అందించారు. అనంతరం కెనరా బ్యాంక్ మేనేజర్ హనుమంత్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు పై చదువుల కోసం బ్యాంకు రుణాలను ఇస్తుందని ప్రతి విద్యార్థి రుణాలను తీసుకొని మంచి భవిష్యత్తులకు పునాది వేయాలని సూచించారు.

## తిరుపతి వాసులకు ప్రతివారం ప్రత్యేక ఉచిత దర్శనం కల్పించాలి

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: తిరుపతి ప్రజలకు ప్రతి మంగళవారం ఉచిత ప్రత్యేక దర్శనం కల్పించాలని కాంగ్రెస్ నాయకుడు, మాజీ మంత్రి చింతామోహన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి వినతి పత్రం సమర్పించామని కాంగ్రెస్ నగర అధ్యక్షుడు యార్లపల్లి గోపి వెల్లడించారు. తిరుపతి ప్రెస్ క్లబ్లో గురువారం మీడియా ముందు ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ హయాంలో తిరుపతి ప్రజలకు ఉచిత దర్శనం ఉండేదని, దానిని వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిందని, కూటమి ప్రభుత్వం తిరిగి కొనసాగించాలని కోరారు. దేవాదాయ శాఖ మంత్రి తిరుపతికి విచ్చేసిన సందర్భంగా .. టీటీడీ పద్మావతి గెస్ట్ హౌస్‌లో మంత్రిని కలిసి స్థానికులకు మంగళవారం దర్శనంతో పాటు అలిపిరి వద్ద త్రిలోక్ సంస్థకు కేటాయించిన 150 ఎకరాలలో టీటీడీ ఉద్యోగులకు ఇళ్ల ప్లాట్లు ఇవ్వాలని కోరారు. గతంలో కరకంబాడి, తారకరామనగర్‌లో టీటీడీ ఉద్యోగులకు స్థలాలు కేటాయించారని, ఉద్యోగులు తిరుమలకి వెళ్లి రావడానికి దూరమవుతుందనే కారణంతో రద్దు చేశారని గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వం పాలనలో వీరికి 35 కిలోమీటర్ల దూరంలో ఉన్న వడమాలపే టలో ప్లాట్లను ఇవ్వడం మరి దూరమవుతుందని విమర్శించారు. ఈ రెండు సమస్యలను కూటమి ప్రభుత్వం తీర్చాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు భానుప్రకాష్, వెంకటేష్ గౌడ్, కుమార్, ఓబీసీ స్టేట్ సెక్రటరీ యార్లగడ్డ గోపి పాల్గొన్నారు.

## నియోజకవర్గంలోని పలు కార్యక్రమాల్లో పాల్గొన్న నేదురుమల్లి



విశాలాంధ్ర - వెంకటగిరి : డక్కిలి మండలం కమ్మ పల్లి గ్రామ పంచాయతీ లో వైఎస్ఆర్సిపి నాయకుడు దూదల రాఘవ నాయుడు కుమారుడు వెంకటేశ్వర్లు యొక్క నలుగు వేడుకలను వారి నివాసం వద్ద ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో పాల్గొని వరుడును ఆశీర్వ దించిన ... తిరుపతి జిల్లా వైయస్సార్సీపి అధ్యక్షు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి. వారి వెంట డక్కిలి మండలం నాయకులు వున్నారు.

## రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని కలిసిన హథీరాం బావాజీ ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త శివ నాయక్

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని హథీరాం బావాజీ ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త,ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షులు బి.శివనాయక్ గురువారం తిరుపతిలోని శ్రీ పద్మావతి అతిథి గృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు.తిరుపతి తిరుమల లో హథీరాం బావాజీ మఠంలో జరుగుతున్న అన్యాయాలు అక్రమాల గురించి,బంజారా భక్తుల యొక్క ఆలయ నిర్మాణం గురించి శివ నాయక్ మంత్రికి వివరించారు.ఈ విషయం పై అధికారులతో కలిసి చర్చించి చర్యలు తీసుకుంటానని, హథీరాం బావాజీ ఆలయాన్ని అతి త్వరలో సందర్శిస్తానని మంత్రి తెలిపినట్లు శివ నాయక్ చెప్పారు.

# కలెక్టర్, ఎస్పీ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్న కమిషనర్

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ :పుత్తూరు పురపాలక సంఘం ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ పండుగను ఘనంగా నిర్వహించడం జరిగింది. దేశం కోసం ఎందరో మహనుభావులు చేసిన త్యాగ ఫలితమే వారందరినీ స్మరిస్తూ, దేశ ప్రజలందరూ శాంతి సౌభ్రాతృత్వాలతో కలిసి మెలిసి జీవించాలని సందేశమిచ్చారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ కె.ఎల్.ఎన్.రెడ్డి మున్సిపల్ చైర్మన్ మున్సిపల్ సిబ్బంది, నాయకులు ,మెప్మా సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.ఇందులో భాగంగా కమీషనర్ కే.ఎల్.ఎన్.రెడ్డి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, సచివాలయ సిబ్బంది మరియు ఇతర సిబ్బంది చేసిన సేవలను ప్రశంసించడం జరిగినది.అలాగే ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ పురపాలక సంఘంను అభివృద్ధి చేయడంలో ఎల్లప్పుడూ ముందు ఉంటానని తెలియజేసారు.78 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్బంగా తిరుపతి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ కమీషనర్ అవార్డును పుత్తూరు పురపాలక సంఘ ము కమీషనర్ కె.ఎల్.ఎన్ రెడ్డి అందుకు న్నారు. ఆయన చేసిన విశిష్ట సేవలకు మరియు మంచి అడ్మినిస్ట్రేషన్ గాను ఈ అవార్డుకు ఎంపిక చేయడం జరిగింది. కమీషనర్ పనిచేసిన 3 సంవత్సరాల కాలంలో ప్రతిసారి అవార్డుకు ఎంపిక కావడం ఆయన చేసిన కృషి ఫలితమే.ఎల్లప్పుడూ ఇదే అడ్మినిస్ట్రేషన్ అందించాలని పురపాలక సంఘం సిబ్బంది సన్మానించడం జరిగింది.ఇందుకు మున్సిపల్ చైర్మన్, నాయకులు, పురపాలక సిబ్బంది , సచివాలయ సిబ్బంది హాజరు అయ్యారు. ప్రతి ఒక్కరు కమీషనర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకున్నారు.

## రాహు-కేతు పూజల్లో సుప్రీం కోర్టు న్యాయూర్తి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో నిర్వహించే రాహు-కేతు సర్పదోష నివారణ పూజల్లో గురువారం సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పంకజ్ మిట్టల్ కుటుంబ సభ్యులతో కలసి పాల్గొన్నారు. అంతకు మునుపు ఆలయ అధికారులు వీరికి దక్షిణ గోపురం వద్ద స్వాగతం పలికారు. ప్రత్యేక రాహు-కేతు పూజల అనంతరం జస్టిస్ పంకజ్ మిట్టల్ స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు వీరికి ఆశీర్వచనం ఇచ్చారు. అదేవి ధంగా స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్, సూపరింటెండెంటు, సీఏస్వో నాగభూషణం యాదవ్, తనిఖీదారు హరిబాబుయాదవ్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వైసీపీ కార్యకర్తను పరామర్శించిన నేదురుమల్లి

విశాలాంధ్ర - వెంకటగిరి : డక్కిలి మండలం నాగోలు పంచాయతీ సర్పంచ్ బాబుబావమరిది వేమల మునియ్యఅనారోగ్యం గురించి బాధపడు తుండంతో వైఎస్ఆర్సిపి తిరుపతి జిల్లా అధ్య క్షులు నేదురుమల్లి రామకుమార్ రెడ్డి మిట్ట పాలెంలోని వారి నివాసంకు చేరుకుని పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యు లను వారి యొక్క ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటామని అధైర్య పడొద్దు అని భరోసా ఇచ్చారు.

## పిచ్చాటూరు ఎస్ఐ వెంకటేష్‌కు జిల్లా ఉత్తమ అవార్డు

విశాలాంధ్ర - పిచ్చాటూరు : 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం తిరుపతి పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల్లో జిల్లా మంత్రి, జిల్లా కలెక్టర్, ఎస్పీ ల చేతుల మీదుగా ఎస్ఐ వెంకటేష్ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. 2024 ఎన్నికల విధులు సక్రమంగా నిర్వహించడంతో పాటు ఆంధ్ర, తమిళనాడు సరిహద్దు ప్రాంతంలో పటిష్ట నిఘా ఉంచడంలో మెరుగైన ప్రతిభను కనబరిచినందుకు గాను ఈ అవార్డును అందిస్తున్నట్లు పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు.పిచ్చాటూరు ఎస్సై వెంకటేష్ ఉత్తమ అవార్డు రావడం పట్ల పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు అభినందనలు తెలిపారు.

## నెలబల్లి-రెట్టపల్లి వేడుకలలో సిపిఐ నాయకులు ప్రభాకర్

విశాలాంధ్ర-చిల్లకూరు: నెలబల్లి-రెట్టపల్లి సచివాలయంలో గురువారం 78వ స్వాతంత్ర్యది నోత్సవ వేడుకలు సర్పంచ్ పారిచెర్ల కోటమ్మ ఆధ్వర్యంలో ఘనంగానిర్వహించారు. సిపిఐ రాష్ట్ర నాయకులు చీపినేటి ప్రభాకర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దేశం కోసం తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహించి దేశాభివృద్ధి కి పాటుప డాలని పిలుపుఇచ్చారు. విధ్యార్థుల కు మిఠాయిలు పంచిపెట్టారు. గ్రామ నాయకులు మాజీ సర్పంచ్ కట్టా రవీంద్రరెడ్డి, రమేష్ రెడ్డి, కిరణ్ రెడ్డి డిడివో సుబ్రమణ్యం , పంచాయతీ కార్యదర్శి శ్యామల, సచివా లయ సిబ్బంది మరియు వార్డు సభ్యులు తదితరులుపాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు అవార్డు

విశాలాంధ్ర-చిల్లకూరు: 78వ స్వాతంత్ర్యదినోత్సవవేడుకలు సందర్భంగా విద్యుత్ శాఖలో అత్యుత్తమ సేవలు అందించిన కడివేడు జూనియర్ లైన్ మ్యాన్ రాజేష్ కుసాంకేతిక డిఇ బాలచందర్ మరియు ఎస్ యే ఓల చేతుల మీదుగా అవార్డు, ప్రశంశా పత్రం అందు కున్నారు. ఎఇ మునిశేఖర్ మరియు సిబ్బంది రాజేష్‌ను అభినందిం చారు. అలాగే శ్రీదర్ రాజు ఎల్ ఐ 2 అవార్డు స్వీకరించారు.

## జిల్లా ఉత్తమ ఎంపీడీఓగా అవార్డు అందుకున్న రాధారాణి

విశాలాంధ్ర - పిచ్చాటూరు : 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్క రించుకొని గురువారం తిరుపతిలోని పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి, ఆనం రామనారాయణ రెడ్డి,జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ఉత్తమ ఎంపీడీఓ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.ఉత్తమ ఎంపీడీఓ అవార్డు అందుకున్న ఎంపీడీవో రాధా రాణికి అధికారులు, ప్రజాప్రతినిధులు, పత్రిక విలేకరులు ,అన్ని పా ర్టీల నాయకులు అభినందనలు తెలిపారు.

## దివ్యాంగులకు ట్రైసైకిళ్లు పంపిణీ

విశాలాంధ్ర-చిల్లకూరు: జిందాల్ సింహపురి విద్యుత్ సంస్థ యాజమాన్యం తమ జేఎస్ పి ఫౌండేషన్, జిందాల్ పవర్ సిఎస్ ఆర్ విభాగం ద్వారా సంస్థ ముఖ్య అధికారి కే. శ్రీనివాస్ చేతుల మీదుగా 78 వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలలో భాగంగా నలుగురు నిరుపేదలకు మోటరైజ్డు ట్రై సైకిళ్ళు అందచేసారు. అంతకు ముందు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సిబ్బంది, ప్రజలు తదితరులుపాల్గొన్నారు.

## తిరుపతిలో హీరోయిన్ హెబ్బాపటేల్ సందడి

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: కుమారి 24ఎఫ్, 24 కిస్సెస్, ఎక్కడికి పోతావు చిన్నవాడా సినిమాల ఫేం, ప్రముఖ హీరోయిన్ హెబ్బా పటేల్ గురువారం తిరుపతి నగరంలో సందడి చేశారు. తుడా రోడ్డు, వాసన్ ఐకేర్ సమీపంలో బర్యాస్ ఫుడ్ రెస్టారెంట్‌ను ఘనంగా ప్రారంభించారు. బర్యాస్ హెూటల్ అధినేతలు శరత్ కుమార్, అజయ్, భరత్‌ల నిర్వహణలో ప్రారంభించిన ఈ హెూటల్ ఓపెనింగ్‌కు తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, టీడీపీ నేత మబ్బు దేవ నారాయణరెడ్డి తదితరులు హాజరయ్యారు. హెబ్బా పటేల్ మాట్లాడుతూ.. తిరుపతి అంటే తనకు చాలా చాలా ఇష్టమన్నారు. ఆ శ్రీవారిని దర్శించుకోవడానికి తన ఫ్యామిలీతో వస్తుంటానని తెలిపారు. బర్యాస్ ఓపెనింగ్ వచ్చి అభిమానులతో సెల్ఫీలు దిగడం ఎంతో సంతోషంగా ఉంద న్నారు. దేశవ్యాప్తంగా ఈ 33వ బ్రాంచ్‌ను తిరుపతి నగర ప్రజలంతా ఆదరించాలని కోరారు. కుటుంబంతో కలిసి వారి ఇళ్లలో కూర్చుని ఆనందంగా తిన్నట్లు ,రుచికరమైన వెజ్ , నాన్ వెజ్ ఐటమ్స్ ను తిని ఆస్వాదించాలని హెబ్బా పటేల్ పిలుపునిచ్చారు. హెబ్బ కోసం ఫ్యాన్స్ ఎగబడ్డారు. ఆమెతో సెల్ఫీలు దిగేందుకు పోటీపడ్డారు.

## బెంగాల్ ఘటనపై సిమ్స్ వైద్యుల నిరసన

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: పశ్చిమ బెంగాల్ రాష్ట్రం కోల్‌కతాలోని ఆర్జీ కర్ ఆసుపత్రిలో మహిళా జూనియర్ డాక్టర్ హత్య, అత్యాచారం ఘటనను నిరసిస్తూ తిరుపతిలో డాక్టర్లు ఆందోళన చేపట్టా రు. స్విమ్స్ రెసిడెంట్ డాక్టర్స్ అండ్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నిరసన జరిగింది. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ధీరజ్ మాట్లాడు తూ.. జూనియర్ డాక్టర్ పై అత్యాచారం కేసులో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం అసలైన నిందితులను వదిలేసి కేసును తప్పుదారి పట్టిం చేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ప్రాణాలు పోసే వైద్యురాలిని అత్యంత దారుణంగా సామూహికంగా అత్యాచారం చేసి ఆపై ఆధారాలను ధ్వంసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని మండిప డ్డారు. శాంతి యుతంగా నిరసన తెలుపుతున్న వైద్యులపై దాడి చేయడం దారుణ మన్నారు. తక్షణ మే నిందితులను అరెస్టు చేసి కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. కోల్ కతా ఘటన మరువక ముందే కర్నూలు ప్రభుత్వాసుపత్రిలో వైద్యుడిపై దాడి చేయడం దారుణమన్నారు. రోగుల ప్రాణాలు కాపాడే వైద్యుల ప్రాణాలకు రక్షణ కల్పించా ల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ రెసిడెంట్ డాక్టర్స్ అండ్ స్టూడెంట్స్ అసోసియేషన్ సభ్యులు డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ అఖిల్, డాక్టర్ శివప్రసాద్,సీనియర్,జూనియర్‌వైద్యులు,ఎంబీబీఎస్ ఇంటర్న్‌షిప్ డాక్టర్లు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : రామచంద్రాపురం మండలంలోని సొరకాయల పాల్యం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా గ్రోమోర్ సంస్థ ప్రతినిధులు విద్యార్థిని విద్యార్థులకు బ్యాగులు, నోట్ పుస్తకాలు, పెన్నులు, జామెంట్రీ బాక్సు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జయసుధ, కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ జోనల్ మేనేజర్ రమణారెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ మురళి, మధు, పంచాయతీ కార్యదర్శి సుకుమార్,పూజారి సుబ్రహ్మణ్యం యాదవ్,కాయం చంద్ర బాబు యాదవ్,చంగయ్య యాదవ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీకి పులివర్తి నాని నివాళి

విశాలాంధ్ర - పాకాల : పాకాల మండలం పేరసానిపల్లి మాజీ ఎంపీటీసీ మాధవి లత కి చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని గురువారం నివాళు లర్పించారు. మాధవి లత అనారోగ్యంతో మృతి చెందగా, ఆ విషయం తెలుసుకున్న పులివర్తి నాని ఆమె ఇంటికి చేరుకొని మాధవి లత మృతదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు

# ఊరూరా మువ్వన్నెల జెండా రెపరెపలు

## ముప్పాళ్ల రమేష్ బాబుకు ఉత్తమ కమిషనరు పురస్కారం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పురపాలక సంఘం కమిషను ముప్పాళ్ల రమేష్ బాబుకు ఉత్తమ అధికారి పురస్కారం లభించింది. తిరుపతిలో జరిగిన 78వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని రాష్ట్ర దేవదాయశాఖ మంత్రి ఆనం రాం నారాయణరెడ్డి ఈయనకు పురస్కారం, ప్రశంసా పత్రం అందజేశారు. ముప్పాళ్ల రమేష్ బాబు ప్రజలకు చేస్తున్న సేవలను గుర్తించి ఈ పురస్కారం అందచేస్తున్నట్లు ఈ సందర్భంగా మంత్రి ఆనం రాం నారాయణరెడ్డి తెలిపారు. కాగా ముప్పాళ్ల రమేష్ బాబుకు ఉత్తమ కమిషనరు పురస్కారం రావడం పలువురు అభినందించడంతో పాటు శుభాకాంక్షలు తెలియచేశారు.

## ఉత్తమ సేవ అవార్డు అందుకున్న గుడిపాల ఎస్ఐ

విశాలాంధ్ర-గుడిపాల: విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన గుడిపాల ఎస్ఐ రామ్మోహన్‌కు స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా చిత్తూరు పోలీస్ గ్రౌండ్ నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు చేతుల మీదుగా ఉత్తమ సేవ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. గతంలో కూడా తనదైన శైలిలో ఉత్తమ సేవ కనబరిచి ఇలాంటి ప్రశంసా పత్రాల్ని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తమ సేవ అవార్డుతో తాను మరింత మెరుగ్గా తన విధిని నిర్వర్తిస్తానని తెలిపారు. ఉత్తమ సేవా అవార్డు పొందిన ఎస్సై రామ్మోహన్‌ను పలువురు అభినందించారు.

## దామోదర్ నాయుడుకు ఉత్తమ అధికారి పురస్కారం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మోటార్ వెహికల్ ఇన్స్ పెక్టరు బి.దామోదర్ నాయుడుకు ఉత్తమ అధికారి పురస్కారం లభించింది. తిరుపతిలో గురువారం జరిగిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి ఈ పురస్కారాన్ని దామోదర్ నాయుడుకు అందజేశారు. దామోదర్ నాయుడు చేస్తున్న సేవలను గుర్తించి ఈ పురస్కారం, ప్రశంసాపత్రం అందించినట్లు మంత్రి ఆనం రాంనారాయణరెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరు డాక్టర్ వెంకటేశ్వర్ తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు. కాగా ఉత్తమ అధికారి పురస్కారం అందుకున్న వాహన తనిఖీ అధికారి దామోదర్ నాయుడును పలువురు అభినందించడంతో పాటు శుభాకాంక్షలు తెలియచేశారు.

## జీ తెలుగులో మెగా ఈవెంట్ 'శ్రావణలక్ష్మి' ప్రేమలు

విశాలాంధ్ర-తిరుపతి: శ్రావణమాసం ప్రత్యేకంగా ఆదోని వేదికగా నిర్వహించిన జీ తెలుగు మెగా ఈవెంట్ 'శ్రావణలక్ష్మి'ని ఆగస్టు 18వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు ప్రసారం చేయనుందని సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. సరికొత్త సినిమాలతో అలరించే జీ తెలుగు ఈ వారం మరో సూపర్ హిట్ సినిమా ప్రేమలుని వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా అందించేందుకు సిద్ధమైందన్నారు. నస్లెన్ కె గఫూర్, మమితా బైజు నటించిన ప్రేమలు వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ ఆగస్టు 18 సాయంత్రం 5:30 గంటలకు జీ తెలుగులో ప్రసారమవుతుందన్నారు. జీ తెలుగు ఇటీవల ఆదోనిలో ప్రముఖ నటీనటులతో శ్రావణమాసం ప్రత్యేక కార్యక్రమం 'శ్రావణలక్ష్మి' మెగా ఈవెంట్ని నిర్వహించి వీక్షకులకు ఆహ్లాదకరమైన అనుభవాన్ని అందించిందన్నారు. జీ తెలుగు ప్రేక్షకులను మెప్పిస్తూ విజయవంతంగా కొనసాగుతున్న జాబిల్లికోసం ఆకాశమల్లే, మా అన్నయ్య సీరియల్స్ నటీనటులు ఈ వేదికపై నుంచి తమ అభిమానులతో సంభాషించి వారి సంతోషంలో పాలుపంచుకున్నారన్నారు.

## ఎస్ఐ మనోజ్ కుమార్‌కి ఉత్తమ సేవా ప్రశంసా పత్రం

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు రూరల్ ఎస్ఐ మనోజ్ కుమార్ విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తిరుపతి పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, జిల్లా కలెక్టర్ వెంటేశ్వర్, జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు చేతుల మీదుగా ప్రశంస పత్రం అంద చేశారు. ఈ సందర్భంగా రూరల్ ఎస్ఐ మనోజ్ కుమార్ మాట్లాడుతూ ఈ అవార్డ్ రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. దీంతో మరింత బాధ్యత పెరిగిందన్నారు. అనంతరం ప్రజలు, అధికారులకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## పలువురు అధికారులకు ఉత్తమ ప్రతిభ అవార్డులు

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు మండలంలో వివిధ శాఖలో పనిచేస్తున్న పలువురు అధికారులకు ఉత్తమ అవార్డులు వరించాయి. స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని గురువారం తిరుపతిలో జరిగిన కార్యక్రమంలో శ్రీసిటీలో ఏఎస్ఐగా పని చేస్తున్న దయానిధి నాయుడు, సత్యవేడు పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న కానిస్టేబుల్ నరేష్ కుమార్, హౌసింగ్ ఇంచార్జ్ ఏఈ సుబ్రమణ్యం తదితరు లకు రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, జిల్లా కలెక్టర్ వెంకటేశులు, ఎస్పి సుబ్బరాయుడు ఉత్తమ అవార్డులను అందించారు. విధులలో విశేష ప్రతిభ కనబరిచినందుకు వీరు ఉత్తమ ప్రశంసాపత్రాలను మంత్రి చేతుల మీదుగా అందుకున్నారు.

విశాలాంధ్ర-వెంకటగిరి: వెంకటగిరి పట్టణంలోని మున్సిపల్ ఆఫీసు నందు 78వ స్వాతంత్ర వేడుకల్లో పాల్గొని జాతీయజెండాని వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ మరియు జాతీయ తెలుగు దేశం పార్టీ ఉపాధ్యక్షులు వెంపటి మాధవల నాయుడు ఎగురవేశారు. కార్యక్రమంలో వెంకటగిరి పట్టణ అధ్యక్షులు, కమిషనర్, ఛైర్మన్, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, తిరుపతి పార్లమెంట్, రాష్ట్ర, పట్టణ, యువత, ఐటీడీపీ, మహిళ అనుబంధ కమిటీ సభ్యులు, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### గూడూరులో..

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణం లోని అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్, ఆర్డిఓ కిరణ్ కుమార్ జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం విధి నిర్వహణలో ప్రతిభ చూపిన వారికి ఎమ్మెల్యే, ఆర్డీవో చేతుల మీదుగా ప్రశంస పత్రా లను అందచేశారు. ఈ వేడుకల్లో డీఎస్పీ రమణ కుమార్, కమిషనర్ వెంకటేశ్వర్లు, తాసిల్దార్ చంద్రశేఖర్, నాయకులు తానంకి నానాజీ శీలం కిరణ్ కుమార్, భాస్కర్ రెడ్డి, వెంకటేశ్వరరాజు, బిల్లు చెంచు రామయ్య, సర్వోత్తమ్ రెడ్డి, మట్టం శ్రావణి, భారతి, పలుశాఖల అధికారులు, విద్యార్థినీ, విద్యార్థులు పట్టణ ప్రజలు పాల్గొన్నారు. అదేవిధంగా గూడూరు పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం, డిఎస్పీ కార్యాలయం, పురపాలక కార్యాలయం, మండల తహశీల్దార్ కార్యాలయం, పలు ప్రభుత్వ కార్యాలయాల్లో జెండా ఎగురవేశారు.

### చంద్రగిరిలో..

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరి తహసీల్దారు కార్యాలయంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే పులివర్తి నాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసులు, రిజిస్ట్రార్ కార్యాలయం సిబ్బంది, ఇతర అధికారులకు ఎమ్మెల్యే నాని స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తాసిల్దార్ శివరామ సుబ్బయ్య జాతీయ జెండాను ఎగురవేయవలసిందిగా ఎమ్మెల్యే చేతికి దారం అందించారు. కార్యక్రమంలో నాయకులు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

### సత్యవేడులో..

విశాలాంధ్ర-సత్యవేడు: మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఎంపీడీవో చంద్రశేఖర్ పర్యవేక్షణలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో బాలికల గురుకుల విద్యార్థులు, పలువురు అధికారులు మధ్య ఎంపీపీ ప్రతిమ సుశీల్ కుమార్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. వ్యవసాయ శాఖలో ఏవో మురళి, స్థానిక పోలీస్ స్టేషన్లో సీఐ మురళి, ఎస్ఐ వీరాంజనేయులు, పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద సర్పంచ్ మంజుల రమేష్, అటవీ అభివృద్ధి సంస్థ కార్యాలయం లో డివిజనల్ మేనేజర్ బ్రహ్మయ్య, ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాలలో వైద్యాధికారి డాక్టర్ సురేష్, అటవీశాఖ కార్యాలయంలో రేంజర్ జయప్రసాదరావు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ప్రిన్సిపల్ డాక్టర్ ఆనంద్ రెడ్డి, దాసు డిగ్రీ కళాశాలలో కరస్పాండెంట్ పరంధాం, సన్ రైజ్ హైస్కూల్లో కరస్పాండెంట్ సతీష్, శ్రీవిద్య హైస్కూల్లో కరస్పాండెంట్ నాగయ్య జాతీయ పతాకాన్ని ఎగురవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ టు ఉష, ఉపాధి ఏపీవో కృష్ణయ్య, మండల పరిషత్తు సీనియర్ అసిస్టెంట్ శివయ్య, జూనియర్ అసిస్టెంట్ అయ్యప్ప, ఐసిడిఎస్ సూపర్వైజర్లు జ్యోతి, యమున, వెలుగు అకౌంటెంట్ కాంచన, ఎంపిటిసి షీల, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు మస్తానమ్మ, రాబర్ట్, పునీత్ కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

### తిరుపతి టాస్క్‌ఫోర్సులో..

విశాలాంధ్ర-తిరుపతి: ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్స్ కార్యాలయం లో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ.శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సేవ పతకాలను ప్రశంసా పత్రాలను అధికారులకు, సిబ్బందికి అందజేసి వారిని అభినందించారు. ఈ కార్యక్రమాన్ని ఆర్ఐ (ఆపరేషన్స్) సురేష్ కుమార్ రెడ్డి, సీఐ శ్రీనివాసులు నిర్వహించారు.

### జనసేన ఆధ్వర్యంలో..

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలోని గోపాలవనంలో గల జనసేన పార్టీ కార్యాలయం వద్ద ఆ పార్టీ నియోజకవర్గం ఇన్‌ఛార్జి వినుత కోటా జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం స్వాతంత్ర్యానికి చిహ్నంగా పంజరంలో ఉన్న రెండు పావురాలను స్వేచ్ఛగా విడిచి పెట్టారు.

### ఎంజీఎంలో..

ఎంజీఎం పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు డైరెక్టరు గుజ్జూరు మయూర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం కళాశాల ప్రిన్సిపాల్ వీఎస్ రత్నం జెండా వందనం చేశారు. కార్యక్రమంలో ఎంజీఎం కళాశాల ఏవో మహదేవన్, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

### కార్వేటినగరంలో..

విశాలాంధ్ర-కార్వేటినగరం: కార్వేటినగరం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ లత బాలాజీ జెండా ఎగురవేయగా ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ మనోజ్ కుమార్, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ధనుంజయ వర్మ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ రెడ్డి, ప్రభుత్వ డైట్ కళాశాలలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం, అటవీశాఖ అధికారి వెంకటసుబ్బయ్య, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం కోటేశ్వరరావు, డియంపురం ఉన్నత పాఠశాలలో హెచ్ఎం కేశవులు, వృద్ధాశ్రమంలో ఏఎస్ఐ మునికృష్ణ, సిహెచ్‌లో డాక్టర్ భాగ్యలక్ష్మి, ఏఈ గిరీష్, మండల తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ భగవతి, ముక్కరవాని పల్లె పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గుణవతి లోకనాథం నాయుడు, ఆవిష్కరించారు. శ్రీ లక్ష్మీ నరసింహ పాఠశాల 200 అడుగుల జాతీయ పతాకాన్ని ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్, ధనంజయరెడ్డి అధ్యాపకులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

### తడలో..

విశాలాంధ్ర-తడ: అపాచీ పరిశ్రమ ఆవరణలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అపాచీ పరిశ్రమ జీఎం ముత్తు గోవిందస్వామి జాతీయ జెండాను ఎగురవేశారు. అపాచీ పరిశ్రమలో పని చేసే కార్మిక కుటుంబాల పిల్లలు విద్యలో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు భహుమతులు ప్రశంసా పత్రాలను పరిశ్రమ సీఈఓ టోనీ టూ నెలవల రాజేష్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో అపాచీ పరిశ్రమ వీజీఎం గావిన్ చంగ్, పీఆర్ఓ వీ.మోహన్, గ్రామ పెద్దలు జనార్ధన్ రెడ్డి, వేలూరు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

### వేలూరులో..

విశాలాంధ్ర-పిచ్చాటూరు: పిచ్చాటూరు మండలం, వేలూరు గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను సర్పంచ్ సెల్వి శేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం పంచాయతీ పరిధిలోని స్కూల్ నందు జాతీయ జెండాను ఎగుర వేసి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం పాఠశాల విద్యార్థినీ విద్యార్థులుకు, గ్రామ ప్రజలకు మిఠాయిలు, స్వీట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమం మురళి నాయుడు, ఆశా వర్కర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మూఢ విశ్వాసాలను పోగొట్టడమే జన విజ్ఞానం పత్రిక లక్ష్యం

**విశాలాంధ్ర-పలమనేరు:** జన విజ్ఞాన వేదిక ద్వారా వెలువడిన అంతర్జాల పత్రిక జన విజ్ఞానం తొలి సంచికను పలమనేరులో పలమనేరు రచయితల సంఘం కార్యాలయం 'తెల కోవెల'లో రచయిత కవి పలమనేరు బాలాజీ ఆన్లైన్ పత్రికను గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలోజన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు మిఠాయి యుగంధర్ బాబు, ప్రముఖ రచయిత జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి, ఎం ఎస్ ఆర్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ నిర్వాహకులు మలిశెట్టి శ్యాం ప్రసాద్, తదితర రచయితలు పాల్గొన్నారు. ప్రజలలో మూఢ విశ్వాసాలను పోగొట్టి సైన్స్ పట్ల అవగాహన కలుగజేసేందుకు, శాస్త్రీయ అవగాహనను పెంచేందుకు, సైన్స్ ఆర్గనైజేషన్ జన విజ్ఞాన వేదిక వారు ఈ ఆన్లైన్ మాసపత్రికను ఈరోజు నుండి ప్రారంభించారని ఇది తొలి సంచిక అని విశ్వవ్యాప్తంగా ఈ పత్రిక తెలుగు పాఠకులను చేరుకుంటుందని అటు విద్యార్థులలో యువకులలో అందరికీ శాస్త్రీయ విజ్ఞానం పట్ల సరైన అవగాహనను కలుగజేసేందుకు ఈ పత్రిక ఉపయోగపడుతుందని యుగంధర్ బాబు తెలిపారు.

## ఉత్తమ వీఆర్వోగా ప్రవీణ్ కుమార్

**విశాలాంధ్ర-పాలసముద్రం:** ఉత్తమ వీఆర్వోగా ఆముదాల వీఆర్వోగా పని చేస్తున్న ప్రవీణ్ కుమార్ ఉత్తమ వీఆర్వో అవార్డు అందుకున్నారు చిత్తూరులో జరిగిన స్వాతంత్ర దినోత్సవ సభలో ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నారు ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఈ అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందన్నారు. దీంతో మరింత బాధ్యత పెరిగిందని ప్రజలకు రెవిన్యూ పరంగా ఏమైనా సమస్యలు ఉంటే మరింత బాధ్యతగా పనిచేసి వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈయనను పలువురు రెవెన్యూ సిబ్బంది అభినందించారు.

## తల్లి పేరుతో నాలుగు మొక్కలు నాటండి

**విశాలాంధ్ర-పలమనేరు:** స్వతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పలమనేరు ప్రకృతి కన్వీనర్ మల్లిచెట్ల దేవేంద్ర పలమనేరు పరిసరాలలో గల చెరువుగట్టు ప్రక్కన మర్రి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరుగా మీదుగా నాలుగు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. అందరూ తమ తల్లి పేరు మీదుగా మొక్కలు నాటి పర్యావరణానికి మేలు చేయాలని కోరారు. మొక్కలు అవసరమైన వారు సంప్రదించవలసిందిగా కోరారు.

## ఉద్యోగులు ఐక్యతతో పనిచేయండి

**విశాలాంధ్ర-తిరుపతి:** ఉద్యోగులు ప్రతి ఒక్కరూ విధి నిర్వహణలో ఐకమత్యంతో పనిచేసి రోగులకు సేవలను అందించడం ద్వారా ఆసుపత్రి అభివృద్ధికి తోడ్పడాలని ఈ. ఎస్. ఐ. ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్. కె. పద్మావతి పేర్కొన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవంను పురస్కరించుకొని గురువారం ఆసుపత్రి ఆవరణలో జజెండా వందన కార్యక్రమంలో పాల్గొని ప్రశాంగించారు. ఆసుపత్రి ఆవరణలో ప్రివేంటివ్ హెల్త్ చెకప్ క్యాంపు నిర్వహించి అవగాహనా కల్పించారు. ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ కె.పద్మావతితో పాటు ఆర్.ఎం.ఓ. డాక్టర్. ఎ.వి.ఎస్. ప్రసాద్, స్పెషలిస్ట్ డాక్టర్. కె.శ్రీధర్, డాక్టర్. కె.బాలాజీ, నర్సింగ్ సూపరింటెండెంట్ సి.అమ్ములు తదితరులు పాల్గొన్నారు.

## నేడే మండల సర్వసభ్య సమావేశం

**విశాలాంధ్ర-సోమల:** సోమల మండలం మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సమయం శుక్రవారం ఉదయం 11 గం.లకు సాధారణ సర్వసభ్య సమావేశం ను ఎం.పి.పి. ఈశ్వరయ్య అధ్యక్షత న నిర్వహిస్తున్న మని ఇంచార్జి ఎం.డి.ఓ.లక్ష్మీదేవి తెలిపారు. ఈ క్రమంలో మండలం లోని అన్ని ప్రభుత్వ అధికారులు తమ తమ పరిధిలోని అభివృద్ధి కార్యక్రమాలను తెలియజేయాలని కోరారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**విశాలాంధ్ర-తిరుపతి:** తిరుపతి వరదరజనగర్ లోని విశ్వం టాలెంట్ స్కూల్లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో విశ్వం విద్యా సంస్థల అధినేత, కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్.విశ్వనాథ్ రెడ్డి మహాత్మా గాంధీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో విశ్వం విద్యా సంస్థల అకడమిక్ డైరెక్టర్ ఎన్.విశ్వ చందన్ రెడ్డి, కరస్పాండెంట్ తులసి విశ్వనాథ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకటుకునాయి.

### హీరా మదర్సాలో..

**విశాలాంధ్ర-చంద్రగిరి:** చంద్రగిరి మండలం, తొండవాడ గ్రామపంచాయతీలో ఉన్న హీరా మదర్సాలో గురువారం ఉదయం 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మదర్సా ప్రిన్సిపాల్ షేక్ ముబారక్ జాన్ జండా వందనం చేశారు. ఈ వేడుకలలో భాగంగా మదర్సాలో పనిచేస్తున్న టీచింగ్ స్టాఫ్ కు, నాన్ టీచింగ్ స్టాఫ్కు, వర్కింగ్ స్టాఫ్కు, విద్యార్థినిలకు ఆటల-పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. మిఠాయిలు పంచిపెట్టి సంబరాలు చేసుకున్నారు.

### తిరుచానూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో..

**విశాలాంధ్ర-తిరుపతి రూరల్:** స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా తిరుచానూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కమిషన్ నెంబర్ ఆనంద ప్రకాష్ ముఖ్యఅతిథిగా విచ్చేసి జెండాని ఆవిష్కరించారు. అనంతరం అత్యున్నత మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు నగదు బహుమతి మరియు ప్రోత్సకారులు అందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ హైస్కూల్ హెచ్ఎం మురళి, సోషల్ వెల్ఫేర్ డిడి చిన్నయ్య, ఎస్డబ్ల్యు మునిశేఖర్, నర్సింగ్ కాలేజీల జిల్లా అధ్యక్షులు వై ప్రవీణ్, దళిత నాయకులు నగేష్, మధు, తదితరులు పాల్గొన్నారు.

### మున్సిపల్ కార్యాలయంలో..

**విశాలాంధ్ర-పుంగనూరు:** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ నరసింహ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో గాంధీ విగ్రహమునకు మున్సిపల్ చైర్మన్ హలీం భాష టిడిపి నాయకులు సివిరెడ్డి పోలీస్ గిరి సయ్యద్ సుహేల్ భాష సుకుమార్ దేశాధి ప్రకాష్ జాతీయ జెండాను ఎగరవేయడం జరిగింది. ఉద్యోగ నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి శాలువా కప్పి ఘనంగా సన్మానించి ప్రశంస పత్రాలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వెంగ మునిరెడ్డి నేతృత్వంలో మండల టిడిపి నాయకులు మాధవరెడ్డి జాతీయ జెండాను రిజర్వేయడం జరిగింది. మండలంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ఘనంగా సన్మానించి ప్రతిభ పురస్కారాలు అందించడం జరిగింది. అదేవిధంగా పట్టణంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో జాతీయ జెండా ఎగురవేసి విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రాము తన సిబ్బందితో కలిసి జాతీయ జెండాను కార్యాలయం ఎదుట ఎగరవేయడం జరిగింది పోలీస్ స్టేషన్ నందు జాతీయ జెండా ఎగురవేశారు.

### యర్రావారిపాళ్యంలో..

**విశాలాంధ్ర-యర్రావారిపాళ్యం:** మండలంలోని కమళ్ళయ్యగారి పల్లి పంచాయతీ బయమ్మ చెరువు దగ్గర చేపట్టిన జాతీయ అమృత్ సరోవర్ ప్రాజెక్టు దగ్గర ఉపాధి హామీ అధికారులు ఏపీవో ఆషారాణి, జేఈ జయ కుమార్ పాల్గొని జాతీయ పతాక ఆవిష్కరణ చేసి జాతీయ జెండాకు గౌరవ వందనం చేశారు. స్వతంత్ర అమరవీరుల చిత్రపటాలకు పుష్పాంజలు ఘటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### బీసీ యువజన పార్టీ ఆధ్వర్యంలో..

**విశాలాంధ్ర-పుంగనూరు:** దేశంలో పేదలకు.. అన్ని వర్గాలకు స్వతంత్ర ఫలాలు చేరాలి అంటే.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని కఠిన చట్టాలు, కఠిన విధానాలను తీసుకురావాలని బీసీ యువజన పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ పేర్కొన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆ పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ స్వగృహం పుంగనూరులోని "శ్రీ సునంద నిలయం"లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ నాయకులతో కలిసి జాతీయ జెండా ఎగురవేసి, స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులు అర్పించారు.

### బుచ్చినాయుడు కండ్రిగలో..

**విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ:** మండలంలోని 28 పంచాయితీలలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం జరిగాయి. మండల కేంద్రంలోని సచివాలయంలో ఎంపీపీ మేకల సుబ్బలక్ష్మి ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ముఖ్యఅతిథిగా ఎంపీడీవో సాయి లహరి హాజరయ్యారు. పారిశుద్ధ్య కార్మికులకు సర్పంచ్ బూదురు వెంకటమ్మ ఉప సర్పంచ్ కెఎం రాజా పంచాయతీ కార్యదర్శి ఇందిరమ్మ, ఏఓ త్రివిక్రమ్ రావులు వారిని సన్మానించి పారిశుద్ధ్య సరుకులు ఉచితంగా అందించారు. రెవిన్యూ కార్యాలయంలో తహసిల్దార్ సుబ్రహ్మణ్యం జెండా ఎగరవేశారు. మండల విద్యాశాఖ కార్యాలయంలో మొదటి విద్యాశాఖ అధికారి రవీంద్రనాథ్, రెండవ విద్యాశాఖ అధికారి ఆవల ముని సుబ్రహ్మణ్యం, బీసీ హాస్టల్ వార్డెన్ సింగమల రామయ్య, ఎస్సీ హాస్టల్ వార్డెన్ సాల్మన్ రాజ్, ఎస్సీ బాలికల వసతి గృహ వార్డెన్ సుభాషిని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ దివాకర్, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ వెంకట నరసింహ, త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు.

### కల్లివెట్టు జెడ్పి హైస్కూల్లో..

స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కల్లివెట్టు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. మార్చ్ పాస్ట్, నృత్య ప్రదర్శనలు అబ్బుర పరిచాయి. కొత్తపాలెం గ్రామంలో సర్పంచ్ భర్త కేతారి హరి ప్రసాద్ ఆధ్వర్యంలో పరిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. కారణి మిట్ట గ్రామంలో సర్పంచ్ పద్మమ్మ, ఆమె కుమారుడు కందేరి కార్తీక్ నాయుడు, పాఠశాలలో గల విద్యార్థిని విద్యార్థులు దాదాపు 100మందికి ఉచితంగా పలకలు మరియు ఇతర విద్యాసామగ్రిని పంపిణీ చేశారు.మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రమణయ్య స్వతంత్ర సమరయోధులు విశిష్టతను గూర్చి విద్యార్థుల చేత ప్రసంగింపజేశారు.

### పాకాలలో..

**విశాలాంధ్ర-పాకాల:** భారతదేశ 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం పాకాల మండలంలో ఘనంగా జరుపుకున్నారు. స్థానిక పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జడ్పిటిసి పద్మజా రెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షుడు ముని ప్రభాకర్, ఉపాధ్యక్షురాలు సరిత, కమిటీ సభ్యులు, ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ రఫీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### బూదనం గ్రామంలో..

**విశాలాంధ్ర-చిల్లకూరు:** బూదనం గ్రామంలోని మండలపరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో గురువారం స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు సర్పంచ్ పారిచెర్ల నాగలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యాకమిటీ ఛైర్మన్ గోవిందు వెంకటేశ్వర్లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఉపసర్పంచ్ కనపర్తి దిలీప్ కుమార్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు గోవర్ధన్ గిరిబాబు, ఉపాధ్యా యులు చిన మస్తాన్, లావణ్య, గాయత్రి, క్రిష్ణప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పథంలో నడుద్దాం

**విశాలాంధ్ర-శ్రీకాళహస్తి:** దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి పిలుపునిచ్చారు. 78వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని గురువారం ఆయన శ్రీకాళహస్తి పట్టణంలోని ఆర్డీవో, పురపాలక కార్యాలయం, తెలుగుదేశం పార్టీ కార్యాలయం, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, ఎస్ఎస్ జీ పాఠశాలలో జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎందరో మహానుభావుల త్యాగంతో భారత దేశానికి బ్రిటీషు వారి పాలన నుంచి విముక్తి లభించిందన్నారు. స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను మనం మరువకూడదన్నారు. పెద్దలు సంపాదించి పెట్టిన స్వాతంత్ర్యం కాపాడుకోవడంతో పాటు... దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రపంచ దేశాల్లో భారత కీర్తి పతాకను ఎగుర వేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రవిశంకర్ రెడ్డి, పురపాలక సంఘం కమిషనరు ముప్పాళ్ల రమేష్ బాబు, టీడీపీ నేతలు, అధికారులు పాల్గొన్నారు.

## పాఠశాలలకు సామాగ్రి వితరణ

**విశాలాంధ్ర-పలమనేరు :** 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పలమనేరు ప్రపంచ మానవ హక్కుల మండలిచే పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రూ. 6 వేలు విలువగల స్టేషనరీ వస్తువులను గురువారం వితరణగా అందజేశారు. అలాగే ఇదే పాఠశాలలో చదువుకున్న విద్యార్థి రెడ్డి రాహుల్ కు ఐఐటి ఇడుపులపాయ నందు సీటు లభించినందున అతని ఆర్థిక పరిస్థితి దృష్ట్యా రూ. 5 వేల రూపాయల నగదును ప్రధానోపాధ్యాయులు షంషీర్ చేతుల మీదుగా అందజేశారు. ఉత్తమ విద్యార్థులకు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం కు ప్రపంచ మానవ హక్కుల మండలి కార్యవర్గ సభ్యులు దక్షిణ భారతదేశపు మీడియా కార్యదర్శి సుభాన్, జిల్లా అధ్యక్షులు అహ్మద్ భాషా మరియు గౌస్. రమేష్, బద్రునిసా, సాజిదా, కరీం, అష్రాఫ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి చేతుల మీదుగా ఉత్తమ అవార్డును అందుకున్న ఇన్‌చార్జ్ ఎంపీడీవో లక్ష్మీపతి

**విశాలాంధ్ర-కార్వేటినగరం :** రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ జిల్లా ఉత్తమ ఈవో పీఆర్డిగా టి లక్ష్మీపతి గురువారం చిత్తూరులో జరిగిన స్వాతంత్ర దినోత్సవం సభలో జిల్లా ఉత్తమ అవార్డును అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవార్డు ను అందుకోవడం సంతోషంగా ఉందన్నారు. కార్వేటినగరం మండల ఇన్చార్జి ఎంపీడీవో గా పనిచేస్తున్నారు. ఈ బాధ్యత మరింత పెరిగిందని పేర్కొన్నారు. జిల్లా ఉత్తమ అవార్డు రావడంతో మండలపంచాయతీ కార్యదర్శులు ఎంపిటిసి సిబ్బంది జిల్లా ఉత్తమ అవార్డు అందుకోవడం మండలానికి గర్వంగా ఉందన్నారు. అదేవిధంగా మండల విద్యాశాఖ అధికారి ఎం విజయ్ కుమార్ కు జిల్లా ఉత్తమ అవార్డు మంత్రి సత్య కుమార్ యాదవ్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఎంఈఓ విజయ్ కుమార్ కు జిల్లా ఉత్తమ అవార్డు రావడంతో పలు ఉపాధ్యాయ సంఘం నాయకులు గాజుల నాగేశ్వరరావు, హేమచంద్ర రెడ్డి,దేవయ్య రాబర్ట్, వేణుగోపాల్, కిరణ్ కుమార్, గిరిబాబు, తదితరులు అభినందనలు తెలియజేశారు.

## రాష్ట్రంలో ఎన్డీఏ పాలనలోనే నిజమైన స్వేచ్ఛా, స్వాతంత్ర్యం

**విశాలాంధ్ర-తిరుపతి:** తిరుపతి నగర అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ లు కట్టుబడి ఉన్నారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. దేశంలోని ప్రముఖ నగరాలతో పోటీపడేలా తిరుపతి నగరాన్ని తీర్చిదిద్దేందుకు మున్సిపల్ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలని ఆయన కోరారు. ఎమ్మెల్యే నగరంలో జరిగిన పలు స్వాతంత్ర వేడుకల్లో పాల్గొన్నారు. మొదటగా తన నివాసం వద్ద జాతీయ జెండాను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఆవిష్కరించారు. అనంతరం వినాయక సాగర్ లో వాకర్స్ అసోషియేషన్ ఏర్పాటు చేసిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. అలాగే ఎన్జీఓ కాలనీలోని అమరవీరుల స్థూపం వద్ద మాజీ సైనికులు ఏర్పాటు చేసిన స్వాతంత్ర వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని అమరవీరులకు నివాళులు అర్పించారు.

# వాడవాడలా రెపరెపలాడిన జాతీయ జెండా

**విశాలాంధ్ర-తిరుపతి రూరల్:** “ఆధ్యాత్మిక క్షేత్రంలో దేశ భక్తిని పెంపొందించడమే లక్ష్యంగా 133 అడుగుల ఎత్తు కలిగిన జాతీయ జెండాను చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆవిష్కరించారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట కేవీఎస్ స్పోర్ట్స్ పార్క్ లో ఏర్పాటు చేసిన అతిపెద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. ఆగస్టు 15వ తేదీ గురువారం ఉదయం 9 గంటలకు వేద పాఠశాల పిల్లలతో పాటు గ్రామ పంచాయతీ సర్పంచ్ సుబ్రమణ్యం రెడ్డి అధ్యక్షతన జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా 133 అడుగుల వుడెన్ ఫోల్ పై ఎగురుతున్న అతిపెద్ద జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు. మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి ఆధ్వర్యంలో అన్ని వర్గాల ప్రజలు, క్రీడా కారులకు అనుకూలమైన వసతులతో నిర్మించిన స్పోర్ట్స్ పార్క్ లో దేశ భక్తిని సైతం పెంపొందించాలని తపన పడ్డారు చెవిరెడ్డి. ఆ మేరకు నిర్మాణ పనులు ప్రారంభించిన ఆయన ఎన్ని అవాంతరాలు ఎదురైనప్పటికీ అతిపెద్ద జాతీయ జెండాను మాత్రం అనుకున్న సమయానికి ఏర్పాటు చేయించారు. జాతీయ జెండా ఏర్పాటు కోసం ప్రముఖ ఆర్కిటెక్చర్ల పర్యవేక్షణలో 5 నెలల పాటు 50 మంది కార్మికులు శ్రమించారు. వీరందరికీ చెవిరెడ్డి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

### పుత్తూరులో..

**విశాలాంధ్ర-పుత్తూరు టౌన్ :** పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కోటేశ్వరరయ్య అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలలో కళాశాల ఎన్సిసి కన్వీనర్ డాక్టర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన ఎన్సిసి క్యాడెట్ల కవాతు అహుతులను అలరించింది. వైస్ ప్రిన్సిపాల్ వీరయ్య మాట్లాడుతూ విద్యార్థులు హాజరు శాతం పెంచడానికి ప్రతి విద్యార్థి సహకరించాలన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన భారత మాజీ సైనిక అధికారి నాయక్ బత్తల గజేంద్రనాయుడు మాట్లాడుతూ భారత్ సైనిక దళం (ఇండియన్ ఆర్మీ) లోని ఉద్యోగ అవకాశాలను విద్యార్థులకు సవివరంగా వివరించారు. కార్యక్రమంలో బోధన బోధన ఇతర సిబ్బంది విద్యార్థులు అత్యధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

### బాలాయపల్లిలో..

**విశాలాంధ్ర -బాలాయపల్లి :** మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు.మండల పరిషత్ కార్యాలయం లో ఎంపీపీ గూడూరు భాస్కర్ రెడ్డి జాతీయ జెండా ఎగురవేసి జెండా వందనం స్వీకరించారు. తహసీల్దార్ కార్యాలయంలో మండల టీడీపీ అధ్యక్షులు రాయి మస్తాన్ నాయుడు మువ్వన్నెల జెండా ఎగురవేసి జెండా వందనం స్వీకరించారు.కార్యక్రమంలో టీడీపీ క్లస్టర్ ఇంచార్జి రాయి సత్యం నాయుడు తహసీల్దార్ కేవీఆర్ వి ప్రసాద్ రావు, సూపరెండెంట్ వినీల్,డిప్యూటీ తహసీల్దార్ శిరీష ఆర్ ఐ పూర్ణచంద్, విఆర్వోలు శ్రీనివాసులు రెడ్డి, ఆదిశేషయ్య, ఈశ్వర్ రాజు, కిష్టయ్య, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

### పిచ్చాటూరులో..

**విశాలాంధ్ర-పిచ్చాటూరు:** పిచ్చాటూరు మండలం రెవిన్యూ కార్యాలయం నందు 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తహసీల్దార్ రమేష్ బాబు వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం జాతీయ జెండాను ఎగురవేసి వందనం తెలిపారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు, స్వీట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో ఎంఈఓ హేమమాలిని, డి టి వెంకటేష్, విఆర్వోలు రెవిన్యూ సిబ్బందులు, ఏఎస్ఐ రాజు, పోలీసులు పాల్గొన్నారు.

### తొట్టంబేడులో..

**విశాలాంధ్ర-తొట్టంబేడు:** భారత 78వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని గురువారం తొట్టంబేడు మండలంలో వాడవాడలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థల వద్ద జాతీయ జెండా ఆవిష్కరించి వందనం చేశారు. అమరవీరుల త్యాగాలను కొనియాడారు. పెద్దలు సంపాదించి పెట్టిన స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవాలని పిలుపు నిచ్చారు. తొట్టంబేడు తహసీల్దారు కార్యాలయం వద్ద తహసీల్దారు మధుసూదన్ రావు జాతీయ పతాకం ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ ఉన్నం నిర్మల జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్ బాబు, వైసీపీ మండల కన్వీనరు ఉన్నం వాసుదేవనాయుడు తదితరులు పాల్గొన్నారు. మండల వనరుల కేంద్రం వద్ద వద్ద ఎంఈవో భారతి జాతీయ జెండా ఆవిష్కరించారు. ఇక వ్యవసాయ, అటవీశాఖ, గృహ నిర్మాణశాఖ, ఐసీడీఎస్, వెలుగు, ఉపాధిహామీ, విద్యుత్, పంచాయతీ రాజ్ శాఖ కార్యాలయాల వద్ద ఆయా శాఖల అధికారులు జెండా ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. తంగేళ్లపాళెం పీఏసీఎస్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో సీఈవో చిరంజీవులురెడ్డి జెండా ఆవిష్కరించారు. తొట్టంబేడు మండలంలోని ప్రతి గ్రామ సచివాలయం వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. తొట్టంబేడు వెనుకబడిన తరగతులు బాలికల వసతి గృహంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. అదేవిధంగా మండల వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు దేశభక్తిని తెలియచేసే పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

### వరదయ్య పాలెంలో..

**విశాలాంధ్ర-వరదయ్య పాలెం:** వరదయ్య పాలెం మండలం బత్తలవల్లం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల చైర్మన్ పోలయ్య జెండా ఎగురవేశారు. పతాకావిష్కరణ అనంతకం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. పతాకావిష్కరణ అనంతరం పాఠశాల చైర్మన్ పోలయ్య మాట్లాడుతూ.. విద్యార్థులు బాగా చదివి ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నారు. విద్యార్థి దశలోనే భవిష్యత్ లక్ష్యాలను నిర్దేశించుకోవాలని విద్యార్థులకు బహుమతులు అందించి సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రులు గిరి రెడ్డి ఉజ్వల రెడ్డి తడ బాలరాజు శ్రీను వెంకటేష్ నందకిషోర్ సురేష్ రాంబాబు రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

### డివి సత్రంలో..

**విశాలాంధ్ర-దొరవారి సత్రం:** దొరవారి సత్రం మండల పరిధిలో ఉన్న తాసిల్దార్, ఎంపీడీవో, పోలీస్ స్టేషన్, ఆరోగ్య వైద్యశాల, బీసీ గురుకుల పాఠశాల, తదితర కార్యాలయాల్లో గురువారం ఘనంగా 78వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలను ఏర్పాటు చేశారు.

విశాలాంధ్ర
తిరుపతి, చిత్తూరు జిల్లా, శుక్రవారం 16 ఆగస్టు 2024

## ఈ ఏడాది నవంబర్‌లో గగన్‌యాన్ ప్రయోగం

**- ఇస్రో చైర్మన్ సోమనాద్ వెల్లడి**

**షార్‌లో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు**

**విశాలాంధ్ర - సూళ్లూరుపేట :** ఇస్రో ఈ ఏడాది నవంబర్‌లో గగన్ యాన్ మొదటి ప్రయోగం జరుపుతుందని ఇస్రో చైర్మన్ సోమనాద్ తెలియజేసారు.గురువారం షార్‌లోని స్పేస్ సెంటర్ స్కూల్ గ్రౌండ్స్‌లో జరిగిన స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో ఇస్రో చైర్మన్ సోమనాద్ పాల్గొన్నారు. ముందుగా ఇస్రో చైర్మన్ చేతులు మీదుగా జాతీయజెండాను ఆవిష్కరించారు.అనంతరం సిఐ ఎస్ఎఫ్ బలగాలు అందించిన గౌరవ వందనాన్ని స్వీకరించారు,ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తుల ప్రాణత్యాగాల ఫలితమే మనకు స్వతంత్రం తెచ్చిపెట్టిం దన్నారు. గత ఏడాది చంద్రునిపై ఇస్రో అడుగుపెట్టడా నికి కారకులైన ప్రతి ఉద్యోగికి సోమనాద్ సెల్యూట్ చేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన దేశ భక్తి గీతాలకు చేసిన నృత్య ప్రదర్శ నలు అందరి దృష్టిని ఆకర్షించాయి. షార్‌లో వివిధ విభాగాలలో ఉత్తమ సేవలు అందించిన వారికి అవార్డులను ఇస్రో చైర్మన్ చేతులు మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వరుని సేవలో సినీ నటుడు మహేష్ బాబు కుటుంబ సభ్యులు

**విశాలాంధ్ర - శ్రీకాళహస్తి :** శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని సినీ నటుడు మహేష్ బాబు కుటుంబ సభ్యులు గురువారం దర్శించుకున్నారు. శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శనార్థం గురువారం ఉదయం శ్రీకాళహస్తీశ్వరాలయంకు విచ్చేసిన సినీ నటుడు మహేష్ బాబు కుటుంబం, మెగా కన్స్ట్రక్షన్స్ వారి కుటుంబ సభ్యులకు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి సతీమణి బొజ్జల రిషితారెడ్డి ఘన స్వాగతం పలికి, శ్రీ స్వామి, అమ్మ వార్ల ప్రత్యేక దర్శన ఏర్పాట్లు కల్పించారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల దర్శన అనంతరం వీరికి వేద పండితులు ఆశీర్వచనం అందించగా, బొజ్జల రిషిత రెడ్డి శ్రీ స్వామి అమ్మవార్ల చిత్రపటాలను బహుకరించి, తీర్థప్రసాదాలను అందజేశారు.

## శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా పవిత్రోత్సవాలు ప్రారంభం

**విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ :** తిరుమల శ్రీవారి ఆలయంలో పవిత్రోత్సవాలు గురువారం శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. మొదటిరోజు పవిత్ర ప్రతిష్ట నిర్వహించారు.ఈ సందర్భంగా ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్ప స్వామివారిని పవిత్ర మండపంలోని యాగశా లకు వేంచేపుచేశారు. అక్కడ హెూమాలు తదితర వైదిక కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం సంపంగి ప్రాకారంలో వేడుకగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు తదితర సుగంధ ద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. ఈ సందర్భంగా వేద పండితులు పంచసూక్తాలను పఠించారు. ఆ తర్వాత పవిత్ర ప్రతిష్ట జరిగింది. మధ్యాహ్నం స్వామి, అమ్మవార్లకు విశేష సమర్పణ చేశారు.అనంతరం సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారు. రాత్రి యాగశాలలో వైదిక కార్యక్రమాలు జరుగనున్నాయి.ఈ కారణంగా ఆలయంలో తిరుప్పావడ, కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకరణ సేవలను టీటీడీ రద్దు చేసింది. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి, ఆదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఉత్తమ అధికారిణిగా చెల్లి నాగమణి

**విశాలాంధ్ర-చిత్తూరు:** విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లా పరిషత్తు అడ్మినిస్ట్రేటివ్ అఫిసర్ చెల్లి నాగమణి ఉత్తమ అధికారిణిగా ప్రశంషా పత్రం అందుకున్నారు.గురువారం చిత్తూరు జిల్లా కేంద్రంలో నిర్వహించిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ చేతులు మీదు గా ఆమె ప్రసంశలు అందుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ఉత్తమ సేవల అవార్డు అందుకోవడం విధుల పట్ల మరింత బాధ్యత పెంచిందన్నారు.తమ సేవలను గుర్తించి ప్రశంశలు అందించిన ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.ఉత్తమ అవార్డు తీసుకున్న ఆమెకు పలువురు అధికారులు,ప్రజాప్రతినిధులు అభినందనలు తెలియజేశారు.

## మెరుగైన విద్యుత్ సేవలు

**- సోలార్ విద్యుత్తుకు ప్రోత్సాహం**
**- పంపిణీ నష్టాలను తగ్గించేందుకు చర్యలు**
**- వినియోగదారుల సేవలకోసం వాట్సాప్, చాట్బోట్ సేవలు**
**- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సిఎండి కె. సంతోష రావు**

**విశాలాంధ్ర- తిరుపతి :** ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఎపిఎస్పిడిసిఎల్) పరిధిలో విద్యుత్తు వినియోగదారులకు మెరుగైన సేవలతో నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేస్తున్నామని ఆ సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు పేర్కొన్నారు. ఎపిఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాల యంలో గురువారం స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయప తాకావిష్కరణ అనంతరం సిఎండి కె. సంతోష రావు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్యం కోసం అసువులు బాసిన మహనీయుల అడుగుజాడల్లో నడుచుకుంటూ, వారి ఆశయాల సాధనకు అందరూ కృషి చేయాల్సిన అవసరం వుందన్నారు. సంస్థ పరిధిలో 11.93 లక్షల మంది రైతులకు పగటి పూట 9 గంటల నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేసేందుకు వీలుగా ఆంధ్రప్రదేశ్ ఉచిత వ్యవసాయ విద్యుత్తు పథకాన్ని అమలు చేయడానికి ఉద్యోగులు, సిబ్బంది నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.దేశవ్యాప్తంగా సోలార్ విద్యుత్తును ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యల్లో భాగంగా సంస్థ పరిధిలో పిఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం కింద ఇప్పటివరకు 7,655 మంది వినియోగదారులు దరఖాస్తు చేసుకోగా, వాటిలో 7,458 సర్వీసులకు అనుమతి లభించిందన్నారు. అందులో 58 సర్వీసులకు సంబంధించిన పనులు ప్రారంభమైనట్లు తెలిపారు. తద్వారా 214 కిలోవాట్ల సోలార్ విద్యుత్తు ఉత్పత్తి అవుతుంద న్నారు. సంస్థ పరిధిలోని ప్రభుత్వ కార్యాలయ (కలెక్టరేట్లు, ఎపిఎస్ పిడిసిఎల్ సర్కిల్ కార్యాలయాలు) భవనాలపై కూడా రూఫ్ టాప్ సోలార్ విద్యుత్ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆశయా లకు అనుగుణంగా సంస్థ పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల భవనాలపై కూడా సోలార్ వ్యవస్థను ఏర్పాటు చేసే ప్రక్రియపై అధ్యయనం జరుగుతోందని వివరిం చారు.సంస్థ పరిధిలో 2022-23 ఆర్థిక సంవత్సరంలో విద్యుత్ పంపిణీ నష్టాలు 8.10 శాతంగా నమోదు కాగా, 2023-24లో 8.06 శాతానికి తగ్గించామని తెలిపారు. పారిశ్రామిక వినియోగదా రులకు మెరుగైన విద్యుత్తును సరఫరా చేసేందుకు వీలుగా ప్రత్యేక ఫీడర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే 2023-24 ఆర్థిక సంవత్సరంలో 4.52శాతంగా వున్న ట్రాన్స్ఫార్మర్ ఫెయిల్యూర్స్ 2024-25 (జులై-2024 వరకు) 1.82 శాతానికి చేరుకుందన్నారు.విద్యుత్ బిల్లుల చెల్లింపు ప్రక్రియను మరింత సరళతరం చేసేందుకు ఎపిఎస్పిడిసిఎల్ వినియోగదారులకు మొబైల్ అప్లికేషన్ వినియోగంపై విస్తృతంగా అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. సంస్థ పరిధిలో ఆన్లైన్ విద్యుత్ బిల్లుల చెల్లింపుల శాతం 2019-20లో 31.05 శాతంగా వుండగా, 2024-25లో (జులై- 2024 వరకు) 55.69 శాతంగా నమోదైందని తెలియజేశారు.విద్యుత్తు వినియోగదారులు టోల్-ఫ్రీ నంబర్లు: 1912 లేదా 1800 425 155333కు కాల్ చేయడం, 91333 31912 ద్వారా వాట్సాప్ చాట్, చాట్బోట్ సేవల ద్వారా విద్యుత్ సమస్యలను పరిష్కరించుకోవచ్చని సూచిం చారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన నృత్య ప్రదర్శనలు విశేషంగా అకట్టుకున్నాయి. అనంతరం వివిధ ఆటల పోటీల్లో విజేతలకు జ్ఞాపికలను ప్రదానం చేశారు.అత్యుత్తమ సేవలకు గుర్తింపు...సంస్థ పరిధిలో అత్యుత్తమ సేవలందించిన చీఫ్ జనరల్ మేనేజర్లు పి. అయూబ్ ఖాన్, పి. హెచ్. జానకి రామ్, వై. లక్ష్మీ నరసయ్య, జనరల్ మేనేజర్లు ఎన్. శోభా వాలెంటీనాల తోపాటు పలువురు ఉద్యోగులకు సిఎండి కె. సంతోషరావు చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలను అందజేశారు. అలాగే బెస్ట్ సర్కిల్, బెస్ట్ డివిజన్, బెస్ట్ సబ్-డివిజన్ లకు జ్ఞాపిక లను బహూకరించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్లు జె. రమణా దేవి, డి.ఎస్. వరకుమార్, పి. హెచ్. జానకిరామ్, ఆర్. పద్మ, ఎన్. శోభావాలెంటీనా, కె. ఆదిశేషయ్య, కెఆర్ఎస్ ధర్మజ్ఞాని, సిజిఆర్ఎఫ్ చైర్పర్సన్ వి. శ్రీనివాస ఆంజనేయమూర్తి, సభ్యులు కె. రామమోహన రావు, ఎన్. ఎల్. అంజనీకుమార్, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ యం.లావణ్యలక్ష్మి,ఇతరఅధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న నగరపాలక సంస్థ శకటం

**- మొదటి బహుమతి అందుకున్న కమిషనర్ ఎన్.మౌర్య**

**విశాలాంధ్ర- తిరుపతి :** 78 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో పోలీసు పేరెడ్ మైదానంలో ప్రదర్శించిన శకటానికి మొదటి బహుమతి లభించింది. రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణ, కలెక్టర్ వెంకటేశ్వర్ చేతుల మీదుగా కమిషనర్ ఎన్.మౌర్య మొదటి బహుమతిని అందుకు న్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మౌర్య మాట్లాడుతూ ఈ శకటంలో అన్నా క్యాంటీన్, స్మార్ట్ సిటి ఆధ్వర్యంలో నిర్మించిన కచ్చపి ఆడిటోరియం, తూకివాకం వద్ద నిర్వహిస్తున్న ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాన్ని ప్రదర్శించారు. తిరుపతిలోని నాలుగు ప్రాంతాల్లో అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మూడు పూటలా బోజనానికి 73 రూపాయలు అవుతుంటే, పేదలకు 15 రూపాయలకే టిఫిన్, భోజనం అందించనున్నామని తెలిపారు. 41కోట్ల రూపాయల స్మార్ట్ సిటి నిధులతో నిర్మించిన కచ్చపి ఆడిటోరియం.అందరికీ అందుబాటులో ఉండేలా ధరలు నిర్ణయించామని తెలిపారు. నగరంలో సేకరించిన తడి, పొడి చెత్త ను తూకివాకం వద్ద ఏర్పాటు చేసిన.ప్లాంట్ల ద్వారా నిర్వహణ చేసి, చెత్త నుండి సంపద సృష్టిస్తున్నామని అన్నారు. నగరపాలక సంస్థ లోని అధికారులు, సిబ్బంది సమన్వయంతోనే అన్ని సాధించగలుగుతున్నామని అన్నారు.

**తిరుమల భక్తులకు మధురానుభూతిని కలిగించడమే**

## మన కర్తవ్యం

**జాతీయ నాయకుల స్ఫూర్తితో సేవలందించాలి**

**- టీటీడీ ఆదనపు ఈవో**

**విశాలాంధ్ర - తిరుమల కల్చరల్:** భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చేందుకు జాతీయ నాయకులు అకుంఠిత దీక్షతో ఎన్నో త్యాగాలు చేశారని, అలాంటి వారిని టిటిడి ఉద్యోగులు స్ఫూర్తిగా తీసుకుని భక్తులకు మెరుగైన సేవలు అందించి, తిరుమల యాత్ర భక్తుల మనసులో మధురానుభూతిని మిగిల్చే విధంగా విధులు నిర్వహించాలని ఆదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి అన్నారు. తిరుమలలోని గోకులం విశ్రాంతి భవనంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ, స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానేతలు తమ జీవితాలను అంకితం చేశారన్నారు. "మన సనాతన హిందూ ధర్మం, పురాణాలు, వేదాలు మనకు నిస్వార్థ సేవ, త్యాగం మరియు సత్యాన్ని బోధించాయన్నారు. ఆ మార్గంలోనే మన స్వాతంత్ర్య సమరయోధులు స్వాతంత్ర్యం సాధించారన్నారు. వారి బాటలో పయనిస్తూ, ఉద్యోగులందరూ సమన్వయంతో, అత్యంత అంకితభావంతో భక్తులకు సేవలు అందిస్తామని ప్రతిజ్ఞ చేయాలన్నారు. తద్వారా యాత్రికులు మరపురాని తిరుమల తీర్థయాత్ర అనుభవంతో వారి ఇళ్లకు తిరిగి వేళతారని " ఆయన చెప్పారు. రోజుకు దాదాపు 85 వేల మంది భక్తులకు ఇబ్బంది లేకుండా దర్శనం కల్పిస్తున్నామని, టీటీడీ ఉద్యోగులు నాణ్యమైన అన్నప్రసాదాలు అందించడంతోపాటు, క్యూ లైన్‌లు, ఇతర ప్రాంగణాలు పరిశుభ్రంగా ఉంచడంలో 24 గంటలూ ఉత్తమ సేవలందిస్తున్నారన్నారు. రాబోయే రోజులలో భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించి, ప్రపంచవ్యాప్తంగా టీటీడీ ఖ్యాతిని పెంపొందించే విధంగా, వివిధ ఆధ్యాత్మిక సంస్థలకు ఆదర్శప్రాయంగా నిలిచేందుకు బాధ్యతలు నిర్వహిం చాలని" అని ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన టీటీడీకి, భక్తులకు విశేష సేవలు అందిస్తున్న శ్రీవారి సేవకులకు, టీటీడీ సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తులకు చేరవేస్తున్న మీడియా ప్రతినిధులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ2 సత్యనారాయణ, డిప్యూటీ ఈవోలు భాస్కర్, వెంకటయ్య, ఆశా జ్యోతి, విజివోలు సురేంద్ర, ఎస్వీబీ రామకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.